

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 15 ఏప్రిల్ 2024




## జగన్... ఎన్నికల ముందు 'నాన్న... పులి' కథలు ఆపు



* జగన్ కు చిన్న గాయమైతే రాష్ట్రానికి గాయమైనట్లు నాటకాలు ఆడుతున్నారు
* అమర్నాథ్ గౌడ్ ను చెరకు తోటలో నిర్దాక్షణ్యంగా కాల్చేసినప్పుడు రాష్ట్రానికి గాయం కాలేదా? 30 వేల మంది ఆడబిడ్డలు కనిపించకుండాపోతే ఏం కాలేదా?
* రాయితో దాడి జరిగిందా..? మీ వాళ్లతో జరిపించుకున్నారా..?
* ప్రతి ఎన్నికల ముందు మీ మీద దాడి జరగడమో... మీ కుటుంబ సభ్యులు చనిపోవడమో ఎలా జరుగుతోంది..?
* వచ్చే నెల ఈ సమయానికి వైసీపీ అంకం ముగిసిపోతుంది
* ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జాగీరుగా, ప్రజలంతా బానిసలుగా జగన్ చూస్తున్నారు
* యువతలో నైపుణ్య, ప్రతిభ సర్వే ద్వారా కొత్త అవకాశాలు సృష్టిస్తాం
* మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేలా చేస్తాం
* తెనాలి వారాహి విజయ భేరి సభలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: జగన్మోహన్ రెడ్డికి చిన్న గాయమైతే రాష్ట్రానికే గాయమైనట్లు వైసీపీ నాయకులు గగ్గోలు పెడుతున్నారు. తన అక్కను ఎందుకు వేధిస్తున్నావని ప్రశ్నించిన పాపానికి 15 ఏళ్ల బాలుడు అమర్నాథ్ గౌడ్ ను నిర్దాక్షిణ్యంగా చెరుకు తోటలో పెట్రోల్ పోసి చంపేసినప్పుడు రాష్ట్రానికి గాయమవ్వలేదా..? 30 వేల మంది ఆడబిడ్డలు అదృశ్యమైతే రాష్ట్రానికి గాయమవ్వలేదా..? తన తండ్రిని అన్యాయంగా చంపేశారని జగన్ కు సోదరి అయ్యే డా.సునీత న్యాయపోరాటం చేస్తుంటే, ఇదే విషయంపై సొంత చెల్లెలు కూడా గొంతెత్తి న్యాయం చేయమంటే అనరాని మాటలు అంటే రాష్ట్రానికి గాయం అవ్వలేదా..? చంద్రబాబుతో సహా ప్రతిపక్ష నాయకులపై రాళ్ల వర్షం కురిపిస్తే రాష్ట్రానికి గాయమవ్వలేదా..? జగన్ ఒక్కడిపైనే చిన్న గులకరాయి పడితే గాయమైనట్టా..? అని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నిలదీశారు. అదేం విచిత్రమో జగన్ కు ఎలక్షన్ ముందే గాయాలవుతాయి... ఎలక్షన్ ముందే ఆయన తాలుకు మనుషులు చచ్చిపోవడమే, చంపేయడమే జరుగుతుందని వ్యాఖ్యానించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం తెనాలిలో నిర్వహించిన వారాహి విజయభేరీ సభలో జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్, తెనాలి అసెంబ్లీ అభ్యర్థి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, గుంటూరు పార్లమెంటు కూటమి అభ్యర్థి శ్రీ పెమ్మసాని చంద్రశేఖర్ లతో కలిసి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "శ్రీ కొడవగంటి కుటుంబరావు చెప్పినట్లు అధికారం, డబ్బు ఉన్నవాడు ఏం చేసినా మధ్య తరగతి వ్యక్తులుగా దానికో నైతిక భాష్యం మనకు మనమే చెప్పుకుంటాం. కాకినాడలో ఉన్న మాఫియా డాన్ ఎవరినైనా కత్తితో పొడిస్తే ''పాపం'' ఏ పరిస్థితుల్లో కత్తితో పొడిచాడో అంటాం. వివేకానందరెడ్డిని గొడ్డలితో నరికేస్తే ఏ పరిస్థితుల్లో చేయాల్సి వచ్చిందో ''పాపం'' అంటాం. 30 వేల మంది ఆడపడుచులు రాష్ట్రం నుంచి అదృశ్యమైతే జగన్ ఏం చేస్తాడు ''పాపం'' అని సర్ది చెప్పుకుంటాం.

### * నాటకాలు ఆపండి... చూడలేకపోతున్నాము

సగటు మధ్య తరగతి ప్రజలు చేస్తున్న తప్పు ఇదే. మన హక్కుల్ని మనమే కాలరాసుకుంటున్నాం. నైతిక భాష్యం ముసుగులో పెద్దలకు మనమే అధికారం ఇస్తున్నాం. ఇది తరతరాలుగా వస్తున్న మధ్య తరగతి జాడ్యం. జగన్ కు గాయమైతే మనందరికీ అయినట్లు కాదు... రాష్ట్రానికి అయినట్లు కాదు. నిన్న జగన్ గారికి దెబ్బతగిలితే మా పార్టీ నాయకులు నా దగ్గరకు వచ్చి ఆయన త్వరగా కోలుకోవాలని స్టేట్మెంట్ ఇవ్వండి సార్ అని అడిగారు. స్టేట్మెంట్ ఇవ్వడానికి నిజంగా ఆయనపై దాడి జరిగిందా..? లేకపోతే ఆయనే కొట్టుకున్నాడో ఎవరికి తెలుసు..? దాడి జరిగిన సమయంలోనే కరెక్టుగా కరెంటుపోయింది. పూలదండలో రాయి పెట్టి ఆయనే కొట్టుకున్నాడేమో..? నిజంగా దాడి జరిగితే ఆ దాడి చేసిన వాడిని పట్టుకోండి. చుట్టూ నాలుగు అంచెల భద్రత ఉంది. మందీమార్బలం ఉన్నా కరెక్టుగా రాయి తగిలింది అంటే కచ్చితంగా దీనిపై చాలా అనుమానాలు ఉన్నాయి. ప్రతిసారీ ''నాన్న పులి'' కథలాగా ఎలక్షన్ ముందు ఈ సెంట్మెంట్ డ్రామాలు చేస్తున్నారు. నాటకాలు ఆపండి భరించలేకపోతున్నాం. గతంలో ప్రజారాజ్యం తరపున ఖమ్మం పర్యటకు వెళ్లినప్పుడు నా మీద రాళ్లు పడ్డాయి. అప్పుడు చెప్పుకోవడానికి నా దగ్గర మీడియా కూడా లేదు. నేను ఏమీ ముఖ్యమంత్రి కొడుకును కాదు కదా..? అందుకే నా మీద కనీసం రాళ్లు వేసినట్లు కూడా బయటకు తెలియలేదు.

### * కోడి కత్తి లాంటిదే అనిపిస్తోంది

జగన్ చుట్టూ భారీగా భద్రత ఉంది. మరి వారు తలుచుకుంటే రాయి వేసిన వాడిని నిమిషాల్లో పట్టుకోవాలి కదా..? ఎందుకు పట్టుకోలేదు. అయినా అందరి మీద దాడి చేసిన వ్యక్తిపై ఎవరైనా దాడి చేయడానికి సాహసిస్తారా..? వైసీపీ నాయకులే రాళ్లతో దాడి చేయించారేమో..? జగన్ ను ముఖ్యమంత్రిని చేయడానికే 2019లో విశాఖ విమానాశ్రయంలో కోడికత్తితో పొడిచానని దాడి చేసిన వ్యక్తే చెప్పాడు. అలాంటిదే ఇది కూడా అనిపిస్తోంది. ఇలాంటి సెంటిమెంటు డ్రామాలకు మనం పడాల్సిన అవసరం లేదు. సొంత చిన్నాన్నను గొడ్డలితో నరికేసి గుండెపోటు అని చెప్పిన మనుషులు వీళ్లు. వీళ్ల కథలు మనం ఎలా నమ్ముతాం..? వివేకా కేసులో సీబీఐ అధికారులను కూడా ప్రశాంతంగా పని చేయనివ్వలేదు. బెదిరిస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినవాడు మనల్ని చంపుతాం, నరుకుతాం అని బెదిరిస్తే చూస్తూ ఎంతకాలం భరిస్తాం. ఎందుకు నోరు మూసుకొని ఉంటున్నాం..?

### * చేతల్లో జగన్ పెద్ద పెత్తందారుడు... చెప్పేవి క్లాస్ వార్ కహానీలు

క్లాస్ వార్ అని రోజూ గొంతు చించుకుంటున్న జగన్ కు 30 వేల మంది ఆడపడుచులు రాష్ట్రం నుంచి మాయం అయినట్లు చెబితే, దానిపై సమీక్షించే తీరిక లేకపోయింది. క్లాస్ వార్ అని మాట్లాడుతున్న జగన్ పాలన ప్రారంభించగానే రోజువారీ కూలి పనులు చేసే 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టారు. ఇసుక కొరత సృష్టించి 40 మంది చావులకు కారణం అయ్యాడు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాల్సిన రూ.450 కోట్ల నిధులను పక్కదారి పట్టించాడు. క్లాస్ వార్ అని కథలు చెప్పే జగన్ నిజంగా పేదల తరఫున నిలబడితే ఇంతమంది ప్రజలు మాకు ఘనంగా స్వాగతం ఎందుకు చెబుతారు..? మమ్మిల్ని గుండెల్లో పెట్టుకొని ఎందుకు చూసుకుంటారు..? ఈ ప్రభుత్వం ఎప్పుడు పోతుందా అని ఎందుకు ఎదురు చూస్తారు..? ప్రజలకు ఎవరు పెత్తందారుడో తెలుసు. ఎవరు గత అయిదేళ్లుగా నిత్యం వేధిస్తున్నాడో తెలుసు.

### * వచ్చే నెల ఇదే సమయానికి వైసీపీ ఓటమి బ్యాలెట్ బాక్సుల్లో ఉంటుంది



వచ్చే నెల ఇదే సమయానికి వైసీపీ ఓటమి తీర్పు బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమై ఉంటుంది. అయిదేళ్ల దుష్ట పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైంది. నేడు మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి. ఎంతో గొప్ప ఆశయాలతో, భవిష్యత్తు కలలతో రాసిన రాజ్యాంగం, ప్రజాస్వామ్య స్ఫూర్తిని రాష్ట్రంలో బతికించాలనేదే నా కోరిక. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు కావాలనేది నా ఆకాంక్ష. రాష్ట్రంలో అంతిమదశలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని బలంగా కాపాడాలనే గట్టి ఆశయంతోనే ఈ వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వను అన్న మాటకు కట్టుబడి రాజకీయం చేస్తున్నాను. కాస్త వెనక్కు తగ్గి రాజకీయం చేసినా, ప్రజల్ని గెలిపించాలనే ఆశతోనే పని చేస్తున్నాను. రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం చేసిన తర్వాతే ఓట్లు అడుగుతాను అని గొప్పలు చెప్పిన వ్యక్తి నేడు సారా వ్యాపారిగా మారిపోయాడు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారిస్తున్నాడు. 16 మద్యం కంపెనీల నుంచి మద్యం రాష్ట్రంలో సరఫరా అవుతుంటే, దానిలో 3 కంపెనీలు సొంత మనుషుల కంపెనీలే. కల్తీ మద్యం తయారు చేసి 40 వేల మంది చావులకు కారణమయ్యాడు. మద్యం తాగితే 10 సంవత్సరాల్లో పాడవ్వాల్సిన ఆరోగ్యం వైసీపీ అమ్ముతున్న విష మద్యం తాగితే ఏడాదిలోనే పూర్తిగా క్షీణిస్తోంది. మద్యం తీసిన ప్రాణాలకు బాధ్యత ఎవరిదీ..? జెపీ వెంచర్స్ పేరుతో ఇసుక రీచ్ లను స్వాధీనం చేసుకొని తన సామాజిక వర్గ పరివారంతో ఇసుకను బహిరంగంగా దోచుకుతింటున్నారు. గతంలో రీచ్ లలో కొందరు స్థానికులు పనిచేసేవారు. వారు కూడా సొంతంగా సంపాదించుకునే వారు. వైసీపీ హయాంలో ఇసుక రీచ్ లన్నీ వైసీపీ నాయకుల ఆధీనంలోకి వెళ్లాయి. మొత్తం సంపద ఒకరి వద్దనే ఉండిపోతోంది. దీంతో బలిసి కొట్టుకుంటున్నారు. ప్రజల స్వేచ్ఛతో ఆటలాడుతున్నారు. స్వేచ్ఛను కాలరాస్తే తొక్కిపడేస్తాం అని ప్రజలంతా చెప్పాల్సిన సమయం వచ్చింది.

### * ఉద్యోగులతో సఖ్యత... సకాలంలో జీతాలు

జగన్ మాయ మాటలు చెప్పినట్లుగా సీపీఎస్ ను వెంటనే రద్దు చేస్తాం.. అందరికీ న్యాయం చేస్తాం అని చెప్పను. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీపీఎస్ రద్దు పైనా చట్టసభల్లో చర్చిస్తాం. దానిని రద్దు చేసేందుకు ఉన్న దారులు, తీసుకోవాల్సిన చర్యలపై అందరికీ ఆమోదయోగ్యంగా నిర్ణయం తీసుకుంటాం. సంవత్సరం లోపు బలమైన నిర్ణయం, సంతోషకరమైన నిర్ణయంతో ముందుకు వస్తాం. ఉద్యోగులకు పింఛను ఎంత ముఖ్యమైందో నాకు తెలుసు. అద్భుతాలు చేస్తానని చెప్పడం లేదు

కొనసాగింపు 2వ పేజీలో...

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం




సోమవారం, 15 ఏప్రిల్ 2024

కాని, ఓ సగటు ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా ప్రభుత్వ ఉద్యోగులకు తగిన విధంగా పింఛను భద్రత కల్పించే బాధ్యతను నేను తీసుకుంటాను. పని చేసే ఎమ్మెల్యేలు ఎలా ఉంటారో ప్రజలు చూసేలా పాలన చేస్తాం. ఉద్యోగులతో సఖ్యంగా ఉంటాము. పోలీసులకు సరెండరు లీవులు, టీఏ, డీఏలు లేకుండా చేసిన వ్యక్తి జగన్. పోలీసుల కష్టాలు నాకు తెలుసు. వారి విధులను దుర్వినియోగపరచం. పోలీసు రిక్రూట్మెంట్ పూర్తి చేసి ఖాళీలు భర్తీ చేస్తాము.

*** ఉపాధ్యాయులను మద్యం షాపుల దగ్గర ఉంచిన వ్యక్తి జగన్**

టీచర్లను లిక్కర్ షాపుల వద్ద ఉంచిన వ్యక్తి, వారి సమస్యలను ఏ మాత్రం పట్టించుకోని వ్యక్తి జగన్. శివశివానీ స్కూలులో పదో తరగతి పేపర్ లీకేజీ చేసిన వ్యక్తికి ఉపాధ్యాయులను ఎలా గౌరవించుకోవాలో ఎలా తెలుస్తుంది. అంగన్ వాడీలు తమ సమస్యలు తీర్చాలని కోరితే తీవ్రంగా కొట్టించిన వ్యక్తి. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులతో సఖ్యతగా ఉంటుంది. వారి సమస్యలను తీర్చేందుకు చొరవ తీసుకుంటుంది. ప్రతి నెలా 1 నుంచి 5 వ తేదీ లోపు జీతాలు అందేలా మేం చూసుకుంటాం. ఈజిప్టులో కొన్ని దశాబ్దాల పాటు తన ఇష్టానుసారం పాలించిన హోస్నీ ముబారక్ ఆగడాలను భరించలేక ఓ టైలర్ మొదట అతడ్ని వ్యతిరేకించి బలంగా నిలబడ్డాడు. తర్వాత ప్రజాగ్రహం ముబారక్ ను గద్దె దిగేలా చేసింది. పొరుగున ఉన్న శ్రీలంకలో ప్రజాగ్రహం అధ్యక్ష భవానాన్ని ఎలా ఆక్రమించిందో, రాష్ట్రంలో సైతం తాడేపల్లి ప్యాలెస్ ను ప్రజాగ్రహం చుట్టుముట్టడం ఖాయం. ఆంధ్రప్రదేశ్ తన జాగీరు అని, ప్రజలంతా తన బానిసలు అని జగన్ భావిస్తున్నాడు. అహం తలకెక్కి రాష్ట్రంలో గుత్తాధిపత్యం తన జన్మహక్కుగా జగన్ భావిస్తున్నాడు. పట్టాదారుల పాస్ పుస్తకాల్లో, సర్వే రాళ్లలో, ఆఖరికి ఇంటి పట్టాలోనూ జగన్ చిత్రాలే కనిపిస్తున్నాయి. ప్రజల ఆస్తి, అధికారం తన సొంతం అన్నట్లు అహంకారం తలకెక్కి, ప్రతి ఒక్కరినీ తన కింద బతకాలన్నట్లు చూస్తున్న జగన్ కు బుద్ధి చెప్పే రోజు తొందర్లోనే రాబోతోంది. ఆ దెబ్బకు జగన్ ఎక్కడికి వెళ్తాడో కూడా తెలీదు.

*** తెనాలి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం**

తెనాలి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. శ్రీ నాదెండ్ల మనోహర్ గారు గెలిచిన వెంటనే పెండింగ్ లో ఉన్న సమస్యలను తీర్చే బాధ్యత తీసుకుంటారు. చివరి దశలో ఉన్న రక్షిత మంచినీటి పథకం నుంచి పైపులైన్లు వేసి కుళాయి కనెక్షన్లు బిగిస్తాం. తెనాలి – విజయవాడ రహదారి, తెనాలి – గుంటూరు రహదారి విస్తరణ బాధ్యతలు తీసుకుంటాం. కాలువల సుందరీకరణ చేసి, చెత్త దుర్గంధం నుంచి తెనాలిని బయటకు తీసుకొస్తాం. కొల్లిపరలో చెక్ డ్యాంల నిర్మాణం చేస్తాం. ఆర్య వైశ్య సమాజానికి, విశ్వ బ్రాహ్మణులకు తగిన విధంగా రక్షణ కల్పించే బాధ్యతను తీసుకుంటాం. వారిపై దాడులు చేసే వారిని తగిన విధంగా శిక్షిస్తాం. వరద ముంపు గ్రామాల్లో రిటైనింగ్ వాల్ నిర్మిస్తాం. ట్రాఫిక్ సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ ఆస్పత్రులను ఆధునీకరించి, సిబ్బందిని నియమించేలా చూస్తాం.

*** ఓ అంబటి రాయుడు... ఓ నితీశ్ రెడ్డి కావచ్చు**

యువతలో మనకు తెలియని అపూర్వమైన స్కిల్స్ దాగి ఉండొచ్చు. ఓ అంబటి రాయుడులా, ఓ నితీష్ రెడ్డిలా క్రీడాకారులు కావొచ్చు. అద్భుతమైన స్టార్టప్స్ మొదలుపెట్టే ఆలోచనలు దాగి ఉండొచ్చు. నేను నా టీనేజీలో నటన అనే నైపుణ్యం నేర్చుకోవడం ద్వారానే మీ మధ్య ఉన్నాను. యువతలో ఎంతో ప్రతిభ దాగి ఉంటుంది. వారు ఏదో చేయాలనే అభిరుచి, ఉత్సాహంతో ఉంటారు. దాన్ని గుర్తించాలి. యువతతోపాటు మహిళలకు సైతం ఆర్థిక పరిపుష్టి సాధించాలి. రూ.5 వేలకు యువత ప్రతిభ, సామర్థ్యం తొక్కిపట్టి, చాకిరీ చేయించాలనే మనస్తత్వం నాది కాదు. యువతలో ఉన్న అపార శక్తిని బయటకు తీస్తే గొప్ప వ్యక్తులు మన నుంచి వస్తారని బలంగా నమ్ముతాను. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలోని యువత ప్రతిభ, నైపుణ్యం, అభిరుచి అంశాలపై పూర్తిస్థాయి సర్వే చేస్తాం. దానికి అనుగుణంగా పక్కా ప్రణాళికతో నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. మహిళలు సైతం తమకు ఇష్టమైన రంగాల్లో ముందుకు వెళ్లేందుకు తగిన విధంగా నైపుణ్య కేంద్రాలను అందుబాటులోనే ఏర్పాటు చేసే బాధ్యతను తీసుకుంటాం. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేలా చేస్తాము.

*** ఎస్సీ యువత, ముస్లిం పెద్దలు ఏది మంచో ఆలోచించాలి**

ఎస్సీలకు సంబంధించిన 27 పథకాలను తీసేసిన వ్యక్తి. అంబేద్కర్ వంటి మహనీయుడి పేరును అంబేద్కర్ విదేశీ విద్యా పథకానికి తీసేసి, తన పేరు పెట్టుకున్న అహంకారి ఎవరో దళితులు ఆలోచించాలి. రూ.4,163 కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను అడ్డంగా వేరే అవసరాలకు మళ్లించిన వ్యక్తి ఎవరో, దళితుడ్ని చంపి డోర్ డెలవరీ చేసిన వ్యక్తికి వంత పాడింది ఎవరో ఎస్సీ యువత, పెద్దలు ఆలోచించాలి. మేం మీకు పూర్తిస్థాయిలో అండగా నిలబడేలా పాలన చేస్తాం. జగన్ పాలనలో తీసేసిన పథకాలను మళ్లీ మొదలుపెట్టే బాధ్యత తీసుకుంటాం. ముస్లిం పెద్దలను కూడా నేను కోరేదే ఒక్కటే. బీజేపీతో కలిశానని మీరు నన్ను దూరం పెట్టొద్దు. మీకు ఎలాంటి కష్టం వచ్చినా, మీ ఇంట్లో పెద్ద కొడుకులా స్పందిస్తాను. మీ భద్రత, సంక్షేమం విషయంలో ఎక్కడా రాజీ పడను. ఏ కష్టం వచ్చినా అక్కును చేర్చుకునేలా మీ కోసం ముందుంటాను. ప్రతి సమస్యను గుండెతో ఆలకిస్తాను.

*** బీసీలకు చేయూతనివ్వడంలో విఫలమయ్యారు**

రాష్ట్రంలో బీసీల జనాభా దాదాపు 2.14 కోట్ల మంది ఉన్నారు. 153 కులాలు ఉన్నట్లు 2019లో వైసీపీ గుర్తించింది. వారికి ఆర్థిక చేయూత ఇవ్వడానికి 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసింది. ఈ కార్పొరేషన్లు వైసీపీ నేతల రాజకీయ పునరావాసానికే పరిమితమయ్యాయి తప్ప పైసా పని కాకుండానే.. వీటి ఛైర్మన్లు, డైరెక్టర్ల పదవీ కాలం ముగిసిపోయింది. 2.14 కోట్ల జనాభా ఉన్న బీసీల్లో కేవలం 44 లక్షల మందికే సంక్షేమ పథకాలు అందుతున్నాయి. మిగిలిన 1.70 కోట్ల మందికి ఎలాంటి పథకాలు అందడం లేదు. మాట్లాడితే నా ఎస్సీ... నా ఎస్టీ... నా బీసీలు అని మాట్లాడే ముఖ్యమంత్రి దీనికి సమాధానం ఏం చెబుతారు. జగన్ ఐదేళ్ల పాలనలో 26వేల మంది బీసీలపై అక్రమ కేసులు బనాయించారు. వందలాది మందిని చంపేశారు. 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించడం ద్వారా దాదాపు 16వేల మంది బీసీలు రాజకీయ అవకాశాలు కోల్పోయారు.

*** ప్రజల కోసం ఎలా పనిచేస్తానో చూపిస్తా**

ఈ అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించడానికి వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వనని 2021లో చెప్పాను. దానికి కట్టుబడే పొత్తు పెట్టుకున్నాం. ప్రజలు గెలవడం కోసం నన్ను నేను తగ్గించుకున్నాను. ఇస్లాం సమాజానికి ఒకటే చెబుతున్నాను. ఈ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకు చాలా కీలకమైనవి... విజ్ఞతతో ఓటెయ్యండి. మిమ్మల్ని ఓట్లు బ్యాంకుగా చూసే వ్యక్తులం కాదు. మీ మీద ఈగ వాలితే అండగా నిలబడే వ్యక్తులం. మీ అభివృద్ధి, సంక్షేమం బాధ్యత మాది. గుంటూరు లోక్ సభ స్థానం నుంచి శ్రీ పెమ్మసాని చంద్రశేఖర్ పోటీ చేస్తున్నారు. విదేశాల్లో సంపాదించి.. మన ప్రాంతంపై మమకారంతో వచ్చారు. ఆయనకు ప్రజల కోసం పనిచేయడం తప్ప వేరే ఆలోచన లేదు, ఆయనకు మన సర్వస్వం ధార పోసైనా సరే గెలుపు ఇవ్వాలి. అలాగే తెనాలి శాసనసభ నియోజకవర్గం నుంచి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పోటీ చేస్తున్నారు. రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి. పదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. తెనాలి సమస్యలపై పూర్తి అవగాహన ఉంది. చర్చిలు, షాదిఖానాలు, వంతెనలు నిర్మించిన వ్యక్తి. తెనాలిలో అంతర్గత రోడ్లతో పాటు మెయిన్ రోడ్లను నిర్మించారు. మనోహర్ గారు కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, జాతీయ స్థాయి టెన్నిస్ ప్లేయర్. అందుకే ఆయన క్రీడలను, యువతను ప్రోత్సాహించేందుకు ఇండోర్ స్టేడియంను నిర్మించారు. 40 ఎకరాలు సేకరించి పేదలకు ఇళ్లు నిర్మించారు. అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందేలా చేశారు. పార్టీకి, నాకు వెన్నెముకగా ఉన్న శ్రీ మనోహర్ గారు లాంటి వ్యక్తిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను. పోలవరం గురించి మాట్లాడకుండా... అబ్బనీ తియ్యని దెబ్బ అని రికార్డింగ్ డ్యాన్సులు వేసుకునే వ్యక్తి ఇరిగేషన్ మంత్రిగా ఉండటం దౌర్భాగ్యం. అలాంటి వ్యక్తులు, బూతులు తిట్టే వ్యక్తులను ఓడిద్దాం. 10 ఏళ్లుగా నేను ఏ విజయం లేకుండా తిట్లు, అవమానాలు పడుతూ ఉన్న వాడిని.. ఒక్కసారి గెలుపును చూపించండి. మీకు ఏ స్థాయిలో పని చేయగలనో చేసి చూపిస్తాను'' అని అన్నారు.

## జనసేనకు రూ. 11.10 లక్షల విరాళం అందజేసిన పార్టీ యూ.కె. బృందం



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ “నా సేన కోసం నా వంతు” కార్యక్రమంలో భాగంగా యూ.కె. జనసేన బృందం రూ. 11.10 లక్షల విరాళం అందజేసింది. పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారి చేతుల మీదుగా చెక్ రూపంలో పార్టీకి అందజేశారు. జనసేన నాయకులు శ్రీ సాగర్ (ఆర్. కే. నాయుడు) గారు, శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. ఈ సహకారం అందజేయడంలో యూ.కె. ఎన్నారై కమిటీ సభ్యులు శ్రీ చంద్ర సిద్దం, శ్రీ శివశంకర్ గంటా, శ్రీ శివ మేక, శ్రీ నాగరాజు వడ్రాణం, శ్రీ అచ్యుత రాజు కుర్మాపు, శ్రీ అమల చలమలశెట్టి, పద్మజ రామిశెట్టి, శ్రీనివాసరావు రంకిరెడ్డి, శ్రీ అశోక్ మాజేటి, శ్రీ మనోజ్ మంత్రాల, శ్రీ జోజి బాబు గుబిలి, శ్రీ శివ రామిశెట్టి, శ్రీ శంకర్ అడపా, శ్రీ హర్ష కాకర్ల, శ్రీ శ్రీధర్ భూపతి కీలక భూమిక పోషించారు. వీరందరికీ జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పక్షాన శ్రీ నాగబాబు గారు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 15 ఏప్రిల్ 2024




## తెనాలిలో జనసేన గర్జన



* జన ప్రవాహంతో కిక్కిరిసిన పుర వీధులు
* జయహో జనసేనాని అంటూ నినదించిన జనం
* శ్రీ పవన్ కళ్యాణ్ కి ఘన స్వాగతం పలికిన తెనాలి ప్రజానీకం
* రెండున్నర గంటలపాటు శ్రీ పవన్ కళ్యాణ్ రోడ్ షో
* హారతులు, గజమాలలతో స్వాగతించిన జన సైనికులు, వీర మహిళలు
* ఆంధ్రా ప్యారిస్ లో జనసేనాని వారాహి విజయ భేరీ
* పొత్తు గెలవాలి.. జగన్ రెడ్డి పోవాలి అంటూ నినదించిన ప్రజలు

శతఘ్ని న్యూస్: ఆంధ్రా ప్యారిస్ గా పేరొందిన తెనాలి పట్టణాన్ని– వారాహి విజయ భేరీ సభకు వచ్చిన జన ప్రవాహం ముంచెత్తింది. జన సేనానికి మద్దతుగా దారి పొడుగునా జన సైనికులు, వీర మహిళలు గర్జించారు. ఎక్కడ చూసినా ఇసుక వేస్తే రాలనంతగా జనంతో తెనాలి పురవీధులు కిక్కిరిసిపోయాయి. హారతులు, గజమాలలు, జయజయ నినాదాలతో కూడిన ప్లకార్డులతో అడుగడుగునా అపూర్వ స్వాగతం పలికారు. వారాహిని అధిరోహించి జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు విజయ భేరీ మోగించారు. పార్టీ పీఏసీ ఛైర్మన్, తెనాలి శాసనసభ జనసేన అభ్యర్థి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, కూటమి గుంటూరు పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ లతో పాటు జిల్లా నాయకత్వంతో కలసి ఆంధ్రా ప్యారిస్ అదిరేలా రెండున్నర గంటల పాటు వారాహి వాహనంపై నుంచి రోడ్ షో నిర్వహించారు. వారాహి విజయభేరీ యాత్ర కోసం ఆదివారం సాయంత్రం 5 గంటలకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెనాలి పట్టణం, సుల్తానాబాద్ వద్ద ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్ కు చేరుకున్నారు. శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు శ్రీ గాదె వెంకటేశ్వరరావు, కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్, తెనాలి బీజేపీ ఇంఛార్జ్ శ్రీ కె. వాసుదేవ నాయుడు స్వాగతం పలికారు. 5.30 గంటలకు జనసైనికులు, వీర మహిళల కేరింతల మధ్య సభా ప్రాంగణానికి బయలుదేరారు. వారాహి విజయభేరీ సభకు తెనాలి పట్టణంతో పాటు చుట్టు పక్కల నియోజకవర్గాల జనసైనికులు, వీర మహిళలు, టీడీపీ శ్రేణులు వేలాదిగా తరలిరావడతో వారాహి వాహనం ముందుకు కదలలేని పరిస్థితి నెలకొంది. దీంతో కొంతదూరం వాహనంపై రోడ్ షో నిర్వహించి సుల్తానాబాద్ ప్రధాన రహదారి మీద వారాహి వాహనాన్ని అధిరోహించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారికి మహిళలు హారతులు పట్టారు. పూల వర్షం కురిపించారు. వారాహికి గుమ్మడికాయలతో దిష్టి తీస్తుండగా ముందుకు కదిలారు. పట్టణాన్ని ముంచెత్తిన జనప్రవాహంలో వారాహి అడుగు అడుగు ముందుకు కదలగా ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ శ్రీ పవన్ కళ్యాణ్ గారు రోడ్ షో నిర్వహించారు. రహదారికి చుట్టుపక్కల ఉన్న భవనాలు, చెట్లు, స్థంభాలు మొత్తం జనంతో నిండిపోయాయి. పట్టణం మొత్తం జనసేన జెండాలు, మద్దతుగా తరలివచ్చిన టీడీపీ, బీజేపీ శ్రేణులు ప్రదర్శించిన జెండాలు రెపరెపలాడాయి. జనసేనానికి మద్దతుగా తెనాలి పట్టణం నుంచి రెల్లి సోదరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మద్దతు తెలిపారు. 75 ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రలో తమను గుర్తించిన ఏకైక నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. మున్సిపల్ ఒప్పంద కార్మికులు సమాన పనికి సమాన వేతనం కల్పించేలా కృషి చేయాలని కోరుతూ తమ సమస్యను ప్లకార్డుల రూపంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువచ్చారు.

*** హల్లో తెనాలి.. బైబై వైసీపీ..**

సుల్తానాబాద్, చెంచుపేటల్లో జనసేన శ్రేణులు గజమాలలతో శ్రీ పవన్ కళ్యాణ్ గారిని సత్కరించారు. యువత మై ఫస్ట్ ఓట్ ఫర్ జనసేన అంటూ తమ మొదటి ఓటు జనసేన పార్టీకి వేస్తామంటూ ప్లకార్డులు రాసి ప్రదర్శించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారికి పూల మాలలు వేసేందుకు అభిమానులు పోటీ పడగా చాలా మంది నుంచి మాలలు స్వీకరించి మెడన ధరించి ఉత్తేజపరిచారు. పొత్తు గెలవాలి.. జగన్ పోవాలి అంటూ రాసిన ప్లకార్డులు అడుగడుగునా దర్శనమిచ్చాయి. హల్లో ఏపీ.. బైబై వైసీపీ.. హల్లో తెనాలి.. బైబై వైసీపీ.. అంటూ దారిపొడుగునా మూడు పార్టీల శ్రేణులు నినదించారు.

*** టీడీపీ, బీజేపీ శ్రేణుల మద్దతు**

సుల్తానాబాద్, చెంచుపేట, ఫ్లై ఓవర్ మీదుగా వారాహి విజయ భేరీ యాత్ర మార్కెట్ సెంటర్ కి చేరుకుంది. జనసేన శ్రేణులతో పాటు టీడీపీ, బీజేపీ శ్రేణులు కూడా వారాహి యాత్రకు మద్దతుగా పెద్ద ఎత్తున తెనాలి తరలివచ్చాయి. జనసేన, టీడీపీ రంగులతో కూడిన బెలూన్లు ప్రదర్శిస్తూ జయజయ ధ్వానాలు చేశారు. మార్కెట్ సెంటర్ లో శ్రీ పవన్ కళ్యాణ్ గారి ప్రసంగం ఆద్యంతం ప్రజలు ఆసక్తిగా వింటూ, మద్దతుగా నినాదాలు చేశారు.

## గెలుస్తున్నాం.. అభివృద్ధి చేసి చూపుతాం



*** తెనాలి వారాహి విజయభేరి సభలో శ్రీ నాదెండ్ల మనోహర్**

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, తెనాలి శాసన సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న జనసేన అభ్యర్థి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు తెనాలిలో జరిగిన వారాహి విజయభేరి సభలో మాట్లాడుతూ.. "ఈ సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి విజయం సాధించబోతోంది. తెనాలిని అభివృద్ధి చేసి చూపించబోతున్నాం. గతంలో చేశాం. ఇప్పుడు దాన్ని కొనసాగిస్తాం. ఓట్ల కోసం ఉపన్యాసాలు ఇస్తే సరిపోదు. ప్రజల కోసం నిలబడాలి అభివృద్ధి చేయాలి. ఆరు నెలల క్రితం తెనాలి వచ్చినప్పుడు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? మార్కెట్ వద్ద కొత్త భవనం నిర్మిస్తామన్నారు. షాదీ ఖానా నిర్మిస్తామన్నారు. కొల్లిపరలో రూ. 5 కోట్లతో మార్కెట్ యార్డు నిర్మిస్తామన్నారు. ఈ సీఎం ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలేనా? గతంలో శాసనసభ్యుడిగా నేను తెనాలి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి అందరికీ తెలుసు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం రాగానే తెనాలి నుంచి జాతీయ రహదారికి నాలుగు లైన్ల రహదారి నిర్మిస్తాం. ముస్లిం యువతకు స్కిల్ డెవలప్ చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. షాదీ ఖానాలు నిర్మిస్తాం. ఎస్సీ సోదరులకు శ్మశానవాటికలు నిర్మిస్తాం. పాదయాత్రలో బీసీ సోదరుల కోరిక మేరకు కమ్యూనిటీ హాళ్లు కట్టిస్తాం. తెనాలిలో గంజాయి ఎన్నడూ లేని విధంగా భయంకరంగా విస్తరించింది. లా అండ్ ఆర్డర్ లేకుండా పాలక పక్షం దుర్మార్గంగా వ్యవహరిస్తుంది. ప్రభుత్వంలోకి వచ్చిన వారం రోజుల్లో తెనాలిలో గంజాయి కనబడకుండా చేస్తాం. శ్రీ పవన్ కళ్యాణ్ గారు విలువలతో కూడిన రాజకీయాలకు నిలబడ్డారు. ప్రజలు ఓటు వేసేటప్పుడు ఆలోచించి వేయండి. మన భవిష్యత్తు కోసం మన ఓటు వేయండి" అని అన్నారు.




*** అవినీతికి తావు లేకుండా పని చేస్తాను: డా.పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి**

గుంటూరు పార్లమెంట్ స్థానం నుంచి కూటమి తరపున టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న డా.పెమ్మసాని చంద్ర శేఖర్ మాట్లాడుతూ "ప్రజల కోసం తన సొంత సంపాదనను ధారపోసిన నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. ఆయన సాక్షిగా చెబుతున్నాను.. అవినీతికి తావు లేకుండా ప్రజల కోసం పని చేస్తాను. వైసీపీ పరిపాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయింది. పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. కచ్చితంగా కూటమి ప్రభుత్వంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాము" అన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 15 ఏప్రిల్ 2024




## అంబేద్కర్ జయంతి సందర్భంగా 'క్లీన్ పిఠాపురం - గ్రీన్ పిఠాపురం'



* ముఖ్య అతిధిగా పాల్గొన్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కె.నాగబాబు

శతఘ్ని న్యూస్: డాక్టర్ బీ.అర్.అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా పిఠాపురం నియోజకవర్గంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించాలని జనసేన అధ్యక్షులు, పిఠాపురం అభ్యర్థి శ్రీ పవన్ కల్యాణ్ గారు పిలుపు ఇచ్చారు. ఇందులో భాగంగా ఉప్పాడ గ్రామంలో ఆదివారం కార్యక్రమం చేపట్టారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కె.నాగబాబు గారు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అంబేడర్క్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పిఠాపురం టీడీపీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ గారు, బీజేపీ నియోజక వర్గం ఇంఛార్జ్ శ్రీ బుర్రా కృష్ణంరాజు గారు, కాకినాడ లోక్ సభ అభ్యర్థి శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. అనంతరం ఉప్పాడ వీధుల్లో స్వచ్ఛత కార్యక్రమం చేప్పట్టారు. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను పట్టి పీడిస్తున్న వైసీపీ చెత్త ప్రభుత్వాన్ని తుడిచేసే సమయం వచ్చిందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విధానాలతో పరిపాలన అందించే జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ కూటమి అధికారంలోకి వచ్చాకా ప్రతి వర్గానికీ న్యాయం చేస్తామన్నారు.

* అంబేద్కర్ ని అవమానించిన వైసీపీ సర్కార్

సుదీర్ఘ కాలంగా అమలులో ఉన్న అణగారిన వర్గాల విద్యార్థుల విదేశీ స్కాలర్ షిప్ పథకానికి ఉన్న అంబేద్కర్ గారి పేరు తొలగించి జగన్ మోహన్ రెడ్డి గారు తన పేరు పెట్టుకొని ఆ మహోన్నతుడ్నిఅవమానించారని తెలిపారు. జనసేన, టిడిపి, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి అంబేద్కర్ గారి పేరుపెడతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జనసేన జాతీయ మీడియా అధికార ప్రతినిధి శ్రీ వేములపాటి అజయ్ కుమార్, పార్టీ నేతలు శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్, శ్రీ తుమ్మలపల్లి సాయి చంద్రశేఖర్, ప్రొ.కె.శరత్ కుమార్, శ్రీ కూసంపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చిరంజీవి ప్రోత్సాహంతో జనసేన బలం రెట్టింపయింది



* మెగా అభిమానుల ఆత్మీయ సమావేశంలో శ్రీ కె.నాగబాబు

శతఘ్ని న్యూస్: ఎవరెస్ట్ శిఖరం లాంటి అన్నయ్య శ్రీ చిరంజీవి గారు జనసేన పార్టీకి 5 కోట్ల రూపాయల ప్రోత్సాహం అందించడం చాలా సంతోషకరమైన అంశమని, ఇంతవరకు శ్రీ చిరంజీవి గారి మద్దతు జనసేనకు లేదనే వాళ్ళ నోర్లు ఇప్పుడు మూత పడ్డాయని, శ్రీ చిరంజీవి గారి ఆశీస్సులు జనసేనకు ఎల్లప్పుడూ ఉంటాయని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారు స్పష్టం చేశారు. అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ రవణం స్వామి నాయుడు, జిల్లా అధ్యక్షులు శ్రీ మేడిశెట్టి సూర్యకిరణ్ (కత్తిపూడి బాబీ) ఆధ్వర్యంలో ఆదివారం పిఠాపురంలో జరిగిన మెగా అభిమానుల ఆత్మీయ సమావేశంలో శ్రీ కె. నాగబాబు గారు ముఖ్య అతిధిగా, రాష్ట్ర అధ్యక్షులు పీ. భవానీ కుమార్, జనసేన స్టార్ కాంపైనర్ శ్రీ సాగర్ (అర్.కే.నాయుడు), ఉపాధ్యక్షులు శ్రీ ఏడిద శ్రీనివాస్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ.. మెగా అభిమానులు చిరంజీవి బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్, ఇతర సేవా కార్యక్రమాల ద్వారా ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, రాజకీయ కార్యక్రమాల పట్ల కూడా చురుకైన పాత్ర పోషించాల్సిన సమయం ఇప్పుడు ఆసన్నమైందని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో మెగా అభిమానులు అంతా జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలన అంతం కావాలంటే అన్ని శక్తులు ఏకం కావాల్సిన అవసరం ఉన్నదన్నారు. శ్రీ చిరంజీవి గారి మద్దతు ద్వారా జనసేనకు బలం రెట్టింపైందని తద్వారా మెగా అభిమానులు అందరికీ బాధ్యత పెరిగిందని పునరుద్ఘాటించారు.

* శ్రీ పవన్ కళ్యాణ్ దాతృత్వాన్ని గెలిపించాలి: శ్రీ సాగర్ (అర్.కే.నాయుడు), జనసేన స్టార్ కాంపైనర్

తమ వ్యక్తిగత సంపాదన దాచుకోకుండా కుల, మత, ప్రాంతీయ ఆలోచనలు కూడా లేకుండా సమాజం పట్ల బాధ్యతతో ఎంతో మందికి ఉపయోగ పడేలా సేవ చేస్తున్న జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి దాతృత్వాన్ని గెలిపించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉన్నదని జనసేన స్టార్ కాంపైనర్ శ్రీ సాగర్ (అర్.కే.నాయుడు) అన్నారు. ఒక వ్యక్తిగా ఇంత చేసిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు వ్యవస్థకు ప్రతినిధిగా ఉంటే ఇంకెంత చేయగలరనేది ఆలోచించాలని అన్నారు. మెగా కుటుంబం మన్ననలు లభించడం తమ అదృష్టమని జనసేన కుటుంబ సభ్యుడిగా జనసేన గెలుపు కోసం శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చిరంజీవి గారి అభిమాన సంఘాల నాయకులు ఎల్. శ్యామ్ ప్రసాద్, కె. కృష్ణప్రసాద్, రవికుమార్, చంద్రశేఖర్ రెడ్డి, బైరు వెంకన్న గౌడ్, వీ. రమేష్ నాయుడు, కోపల్లి శ్రీనివాస్, జీ. కొండల్ రావు, జనసేన నాయకులు శ్రీ శరత్, శ్రీ కూసంపూడి శ్రీనివాస్, శ్రీ తుమ్మలపల్లి సాయి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పొత్తు ధర్మాన్ని పాటించి టిడిపి అభ్యర్థిని గెలిపించాలి!



శతఘ్ని న్యూస్: ఆలూరు: దేవనకొండ మండల పరిధిలో ఆదివారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం కార్యకర్తలతో కలిసి శ్రీ లక్ష్మీరంగ కళ్యాణమండపం నందు టిడిపి, జనసేన, బిజెపి, మండల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్, జనసేన ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వెంకప్ప, బిజెపి జిల్లా నాయకుడు వెంకటరాముడు, జనసేన కర్నూలు ఇంచార్జ్ చింత సురేష్ బాబు మాట్లాడుతూ భవిష్యత్తు కోసం ఏర్పడిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి పొత్తు ధర్మాన్ని పాటిస్తూ ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు. కార్యకర్తలు అంతా వీరభద్ర గౌడ్ ను మన అభ్యర్థిగా భావించి ముందుకు సాగాలని అన్నారు. రాష్ట్రంలో చేతగాని సీఎం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారి కష్టాలను తొలగించేందుకు టీడీపీ, జనసేన, బీజేపీలు కూటమిగా ఏర్పడ్డాయని పేర్కొన్నారు. వీరభద్ర గౌడ్ గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరు సైనికుడి మాదిరిగా పని చేయాలని పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికలలో ప్రతిఒక్కరు కష్టపడి మండలంలో టిడిపి అత్యధిక మెజార్టీ తీసుకురావాలని. జగన్‌ను ఓడించాలంటే ప్రతీ ఒక్కరు ఓటు హక్కు సద్విని యోగం చేసుకుని టీడీపీ కూటమికి ఓటు వెయ్యాలన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త అందరిని కలుపుకొని గ్రామంలో వర్గవిభేదాలు లేకుండా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి, లోక్ సత్తా, ఎమ్మార్పీఎస్ నాయకులు బడిగింజలరంగన్న, మలకన్న, చారురామాంజనేయులు, రామారావు, మల్లయ్య, రామచంద్ర నాయుడు, బొజ్జమ్మ, సరోజ, జగదీష్, ఆంటోనీ, రామ లక్ష్మణ్, కప్పట్రాళ్ల మల్లికార్జున, బోడ రవి, సర్పంచ్ భర్త బండ్లయ్య, డీలర్ బండ్లయ్య, మస్తాన్, కుక్కల తిమ్మయ్య, డిష్ సుభాన్, శేఖర్, రాందాస్ గౌడ్, పొట్లపాడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాధవపురం గ్రామంలో అంబేద్కర్ కు ఘన నివాళులు



శతఘ్ని న్యూస్: పిఠాపురం మండలం, మాధవపురం గ్రామంలో 134వ జయంతి వేడుకలు దళిత నాయకులు వేమగిరి బాబ్జి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ జ్యోతుల సతీష్ సమక్షంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పిల్ల శివ శంకర్, జవ్వాది ప్రసాద్, మల్లారపు కుమారి, సిద్ధాంతపునూక రత్నం, వేమగిరి అచ్చారావు, వేమగిరి నాగేంద్ర, నరాల నాగేశ్వరరావు, కరుణ శ్రీను, దొడ్డి పద్మరాజు, కరణం వెంకటరమణ, కరణం బాలచంద్ర, కరణం సత్తిపండు, బావిశెట్టి పెద్దకాపు తదితరులు మరియు అధిక సంఖ్యలో దళిత యువకులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 15 ఏప్రిల్ 2024




## అంబేద్కర్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శనీయం ఆచరణీయం




శతఘ్ని న్యూస్: పిఠాపురం: భారత రాజ్యాంగ నిర్మాత, సామాజికసేవకులు, నాయ్యనిపుణులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జన్మదినోత్సవం సందర్భంగా గొల్లప్రోలుమండలం, దుర్గాడగ్రామంలో అంబేద్కర్ సెంటర్ వద్ద గల బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. సదరు అంబేద్కర్ 134వ జయంతోత్సవాలకు దుర్గాడ స్థానిక అంబేద్కర్ యూత్ గౌరవ అధ్యక్షులు దడాల రాజు, అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ ముర్రే దుర్గాప్రసాద్ ఆహ్వానం మేరకు స్థానిక జనసేన నాయకులు మరియు ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు హాజరై ముందుగా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతుల శ్రీనివాసు తదితరులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయాలు నేటి యువతకు ఆచరణీయమని ఈ సందర్భంగా తెలియజేశారు.బి ఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం భారత రాజ్యాంగం నందు అనేక హక్కులను పొందుపరిచారు. భారత రాజ్యాంగం నిర్మాణ సందర్భంలో బి ఆర్ అంబేద్కర్ నేను మీకు హక్కులను భారత రాజ్యాంగంలో పొందుపరిచాను కాని హక్కులను మీరు కాపాడుకోవాలని అవసరమైతే ఉద్యమాల ద్వారా సాధించుకోవాలని బి ఆర్ అంబేద్కర్ యువతను ఉద్దేశించి ప్రసంగించారని జ్యోతుల శ్రీనివాసు తెలియజేశారు. నేటి యువత అంతా బి ఆర్ అంబేద్కర్ని ఆదర్శంగా తీసుకుని మన సమాజానికి తగిన సేవలను అందివ్వాలని ఈ సందర్భంగా జ్యోతులు శ్రీనివాసు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గాడ గ్రామజనసేన నాయకులు గొల్లపల్లి శివబాబు, ఇంటి వీరబాబు, శేఖ సురేష్, జ్యోతుల వీరబాబు, మేడిబోయిన శ్రీను, జ్యోతుల గోపి, స్థానిక అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ ముర్రే దుర్గప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ దడాలనాగరాజు, కార్యదర్శి బత్తులఅబ్బాయి, జాయింట్ కార్యదర్శి శివకోటి అర్జునుడు, ట్రెజరర్ ఎద్దు సారయ్య, జాయింట్ ట్రెజరర్ దెయ్యాల పెద్దోడు,స్థానిక దళిత నాయకులు శివకోటి అర్జునుడు, గళ్ళ ప్రసాదు, కీర్తి చిన్న, జీలకర్ర భాను నాగబోయిన వీరబాబు, సఖినాల లచ్చబాబు, రేలంగి సూర్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన దేవ వరప్రసాద్



శతఘ్నిన్యూస్:రాజోలు: భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక అసమానతల వల్ల చీకటి నిండిన కోట్లాది కుటుంబాలకు వెలుగు రేఖ, ప్రపంచ దేశాలు విశ్వ విజ్ఞాన దినోత్సవాన్ని తనకు గుర్తుగా ప్రకటించే విధంగా పేరుగాంచిన నడిచే గ్రంథాలయం, చరిత్రఉన్నంతకాలం చరిత్ర సృష్టించాలని కోరుకునే వారికోసం ఎల్లప్పుడూ ఆదర్శవంతంగా నిలిచే మహనీయులు అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా సఖినేటిపల్లి మండలం మూడు తూములు సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులఆర్పించిన రాజోలు నియోజక వర్గ జనసేన టీడీపి బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దేవ వరప్రసాద్ మరియు నాయకులు.

## అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన బొంతు



శతఘ్ని న్యూస్: రాజోలు నియోజకవర్గం: సమసమాజ స్వాప్నికుడు, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం, మలికిపురం మండలం, మలికిపురం భూపతి వారి పేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన జనసేన నాయకులు బొంతు రాజేశ్వరరావు, ముస్కుడి నరసింహ స్వామి, ముప్పర్తి నాని ప్రసాద్, మేడిచర్ల అబ్బులు, తోట త్రిమూర్తులు, ముత్యాల కరుణ్, వీరా వెంకట్, దొమ్మేటి సత్యనారాయణ, నేతల రవి తదితరులు పాల్గిన్నారు.

## సర్వేపల్లిలో అంబేద్కర్ కు ఘన నివాళులు




శతఘ్ని న్యూస్: సర్వేపల్లి: అంబేద్కర్ జయంతి సందర్భంగా మనుబోలు అంబేద్కర్ నగర్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన అంబేద్కర్ అభిమాన సంఘం రాయపాటి కిరణ్, చింతల వెంకటేశ్వర్లు, పుట్టా మస్తాన్, అడపాల పుణోద్, ఆడపాల కామాక్షయ్య, దయానంద, అడాపాల ప్రేమ్ కుమార్, మరియు టీడీపి పార్టీ పెద్దలు తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి, దండు శేఖర్ రెడ్డి, పచ్చిపాల శేఖర్ రెడ్డి, మరియు జనసేన పార్టీ అభిమానులు, జనసైనికులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు ప్రొద్దుటూరు జనసేన ఘన నివాళులు



శతఘ్ని న్యూస్: కడప జిల్లా, ప్రొద్దుటూరు నియోజకవర్గం: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా క్రిమినల్స్ మరియు డర్టీ పాలిటిక్స్ వల్ల మలినమైన ప్రజల హక్కులను కాపడండి అని పాలాభిషేకం చేసి పూల మాలలు వేసి ఘనంగా జయంతి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీలన్ బాషా, మంచాల సంజీవ్, రామాజీ ప్రసాద్, సహదేవ బాషా, అశోక్, వెంకటేష్, నాగరాజ్, లక్ష్మణ్ మరియు ప్రొద్దుటూరు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు పాలకొండ జనసేన ఘన నివాళులు




శతఘ్ని న్యూస్: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం రేగులపాడు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంను ఉద్దేశించి (ఏ ఐ ఎం) అంబేద్కర్ ఇండియా మిషన్ ఇంచార్జ్ వజ్రగడ రవికుమార్ (జానీ) మాట్లాడుతూ నీ కోసం జీవిస్తే నీతోనే జీవిస్తావ్ సమర్థులు మౌనంగా ఉంటే అసమర్థులు రాజ్యమేలుతారు అనే నినాదాలు ఇచ్చినటువంటి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్త, అంటరానితనం, వివక్షలపై బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన మహానుభావుడు "డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్" 133వ జయంతి సందర్భంగా ఇవే మా ఘన నివాళ్ళు భారత దేశం 145 కొట్లా భారతీయ్యుల ప్రజల కోసం తన జీవితాన్ని తన కుటుంబం ని బలి చేసుకోని గొప్ప గొప్ప చదువులు చదివి ప్రపంచంలో నెంబర్ వన్ రాజ్యాంగం రూప కల్పనా చేసినటువంటి మహాన్ భావుడు డా. బి. ఆర్ అంబేద్కర్ ఆయన రాజ్యాంగమే భారతీయ్యులు కి శ్రీ రామరక్షగా భారతదేశంలో అనేక మతాలు ఉన్నగాని అందరం ఒకటే అనే భావన తో జీవించడం గొప్ప సంతోషకరమైన విషయం అని అంబేద్కర్ గారిని చూడాల్సినది కులం, మతం కాదు వారి ఆశయం, అభిమతం. ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడు అని జానీ అన్నారు ముందు రోజు అర్థ రాత్రి 12 గంటలు తరువాత బొడ్లపాడు గ్రామంలో అంబేద్కర్ పాటలుతో ఆయన కు ఘనంగా డాన్స్ లతో పుట్టినరోజు శుభాకాంక్షలు జైభీమ్ జైభీమ్ అనే నినాదాలు తో ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో రేగులపాడు (ఏ ఐ ఎం) టీమ్ శ్రీను, చిన్న రాము, పురుషోత్తం, ఉపేంద్ర, శ్రీను, ప్రకాష్, శంకర్, ఎల్ఐజీ రావు, ఉమా శంకర్, రామకృష్ణ, శంకర్, చింటూ, వంశీ, నవీన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

సోమవారం, 15 ఏప్రిల్ 2024




## మారుమూల వాడలలో సైతం బొర్రా పర్యటన

శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం: నకరికల్లు మండలం, చీమలమర్రి గ్రామంలో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న బొర్రా వెంకట అప్పారావు. దళిత వాడల్లో పర్యటించి వారి సమస్యలను తెలుసుకొని, స్థానిక గ్రామ పెద్దలతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు స్థానికులు మాట్లాడుతూ నడిచేందుకు దారి కూడా కనీసం సరిగా లేదని కరెంటు లేదని గుడిసెల్లో నివసిస్తున్నామని అని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేతినేని శ్రీనివాసరావు, షేక్ సుభాని, షేక్ వలి, షేక్ పెద్దవల్లి, షేక్ బుడగారి వలి, అలపర్తి గిరి, చల్లా నాగ ప్రసాద్, ధ్రువాదుల శ్రీను, నకరికల్లు మండల అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మి, సత్తెనపల్లి ఏడవ వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, సత్తెనపల్లి రూరల్ మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, చిలక పూర్ణ, కడియం అంకమ్మరావు, తోట తిలక్, ముద్వ రాము తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## పాలకొండ నియోజకవర్గ జనసేన, టీడీపీ నాయకుల సమావేశం



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, పాలకొండ నియోజకవర్గంలోని నాలుగు మండలాల జనసేన మరియు టీడీపీ నాయకులతో మరియు ఉమ్మడి అభ్యర్థి నిమ్మక జయకృష్ణతో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీడీపీ-జనసేన రాష్ట్ర సమన్వయకర్త మరియు విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి పాలవలస యశస్వి సమావేశం నిర్వహించి, ఎన్నికలలో తదుపరి కార్యాచారణ గురించి సమాలోచన చేశారు.

## అంబేద్కర్ కు జనసేన ఘన నివాళులు



శతఘ్ని న్యూస్: విజయనగరం: దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, సమసమాజ స్వాప్నికుడు, భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని మన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాలవలస యశస్వి ఆ మహనీయునికి పలు ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి: గొలకోటి విజయలక్ష్మి



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా: అమలాపురం పురపాలక 9వార్డ్ జనసేన కౌన్సిలర్ గొలకోటి విజయ లక్ష్మి వార్డ్ పరిధిలో స్తంభాల మెరకలో డాక్టర్ బీ ఆర్ అంబెడ్కర్ 133వ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఫోల్గొన్నారు. డాక్టర్ బీ ఆర్ అంబెడ్కర్ విగ్రహనికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని, అంబేద్కర్ బాల్యం విద్యాభ్యాసం చదువు నాటి పరిస్థితులు మరియు నేటి పరిస్తితుల గురించి వివరించారు. ఆనాడు రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బీ ఆర్ అంబెద్కర్ రాజ్యాంగంలో రాసిన శాసనాలు చట్టం రూపంలో నేడు ప్రజాస్వామ్యంలో అమలు జరుగుతున్నాయన్నారు. అందరూ అంబెద్కర్ ఆశయాలుస్ఫూర్తిగా తీసుకో వాలి అని కోరారు. ఈ కార్యక్రమలో గొలకోటి వాసు కుంచె రమేష్ గొల్లపల్లి బాబీ కడిమి అన్నవరం, యు. సత్యనారాయణ, ఫాల్గొన్నారు.

## తెనాలిలో జనసేనానికి ఘన స్వాగతం



శతఘ్ని న్యూస్: తెనాలి: వారాహి విజయ భేరీ సభ కోసం ఆదివారం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెనాలి చేరుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్వాగతం పలికేందుకై పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, తెనాలి నియోజక వర్గం అభ్యర్థి నాదెండ్ల మనోహర్ , గుంటూరు లోక్ సభ నియోజక వర్గం అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనబోయిన శ్రీనివాస్ యాదవ్, టీడీపీ, బీజేపీ నేతలు హెలిప్యాడ్ దగ్గర స్వాగతం పలికారు.



## గార్లపాడు గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



శతఘ్ని న్యూస్: మధిర: జనసేన విద్యార్థి విభాగ నాయకులు గంధం ఆనంద్ ఆధ్వర్యంలో భారతరాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా గార్లపాడు గ్రామంలో మహనీయుడికి మధిర నియోజకవర్గం జనసేన విద్యార్థి విభాగ నాయకులు గంధం ఆనంద్ ఫోటోకి పూలమాల వేసి జనసేన పార్టీ తరుపున ఇవే మా ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మహా కూటమి ఉమ్మడి అభ్యర్థికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న పెండ్యాల శ్రీలత



శతఘ్ని న్యూస్: అనంతపురం తెలుగుదేశం జనసేన, బిజెపి, కూటమి ఉమ్మడి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ని బలపరుస్తూ ప్రసాద్ శ్రీమతి శ్రీలక్ష్మి ప్రచారంలో భాగంగా జనసేన నాయకులు పెండ్యాల శ్రీలత, ఎం వి శ్రీనివాస్, విశ్వ, అంజి, 2,3 వ రోడ్డులో ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 15 ఏప్రిల్ 2024




## అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



శతఘ్ని న్యూస్: కూకట్పల్లి: రాజ్యాంగ రూప కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కూకట్పల్లి జనసేన పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా నియోజకవర్గంలోని పలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా కేపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ నందు జనసేన పార్టీ నూతన కార్యాలయం ప్రారంభించి, అంబేద్కర్ చిత్ర పటమునకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మోతీ నగర్ లో అంబేద్కర్ విగ్రహమునకు, మూసాపేట్ చిత్తారమ్మ గుడి ఎదురుగా జనతా నగర్ వద్ద అంబేద్కర్ విగ్రహమునకు, మూసాపేట్ వై జంక్షన్ వద్ద దళిత ఐక్యవేదిక వారు నిర్వహిస్తున్న అంబేద్కర్ విగ్రహమునకు, తెలంగాణ దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ వారు నిర్వహిస్తున్న మేడ్చల్ జిల్లా బాలానగర్ లోఅంబేద్కర్ విగ్రహమునకు, బోయినపల్లి అంబేద్కర్ విగ్రహమువకు, బేగంపేట్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు అంబేద్కర్ విగ్రహమునకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ అంటరాని వారిపై వివక్షను రూపుమాపడానికి మరియు స్త్రీలు మరియు కార్మికుల హక్కుల కోసం పోరాడటానికి అతను తన జీవితాన్ని అంకితం చేశాడు. అందుకే ఆయన జన్మదినాన్ని 'సమానత్వ దినోత్సవం' అని కూడా అంటారు అని గుర్తు చేశారు.భారత రాజ్యాంగానికి ప్రధాన రూపశిల్పిగా డాక్టర్ అంబేద్కర్ పాత్రను కీర్తించారు, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వ సూత్రాలను సమర్థించే రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన చేసిన కృషిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమములో కూకట్పల్లి నియోజకవర్గం లోని జనసేన నాయకులు, పలు అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంపిలి గ్రామంలో ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం: అంపిలి గ్రామంలో కూటమి బలపరిచిన జనసేన అభ్యర్థి "నిమ్మక జయకృష్ణ" గారిని గెలిపించవలసిందిగా మహాకూటమి నేతలు ఓటర్ మహా మహాశయులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు "గర్భాన సత్తిబాబు", పాలకొండ మండల పార్టీ అధ్యక్షులు గండి రామనాయుడు బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు శ్రీమతి తాడంగి సునీత, టిడిపి నాయకులు శ్రీమతి మోజోరు తేజవతి, జనసేన పాలకొండ మండల పార్టీ అధ్యక్షులు మిడితాన ప్రసాద్, స్థానిక, జనసేన నాయకులు జామి రాంబాబు, తదితర బిజెపి జనసేన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం: గురాన అయ్యలు



శతఘ్ని న్యూస్: విజయనగరం: ప్రపంచ గొప్ప మేధావులలో ఒకరిగా, ప్రపంచానికే స్ఫూర్తిప్రదాతగా నిలిచిన అంబేద్కర్ భారతీయునిగా జన్మించడం భారతీయులు చేసుకున్న అదృష్టమని జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు, ఆదాడ మోహన్ రావులు పేర్కొన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని జీఎస్ఆర్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. దేశంలోని సంపద, విజ్ఞానం, సామాజిక న్యాయం, అందరికీ సమానంగా అందాలని అంబేద్కర్ ప్రవచించిన ఆదేశిక సూత్రాలకు అనుగుణంగానే జనసేన పార్టీ ఆవిర్భవించిందన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు అందాలనే ఆయన ఆశయాలను జనసేన పార్టీ తరుపున ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వజ్రపు నవీన్ కుమార్, ఎంటి రాజేష్, ఎమ్. పవన్ కుమార్, మాదువలస శ్రీను, సీహెచ్ కృష్ణ ప్రసాద్, కె. బంగారు నాయుడు, పుథ్వీ భార్గవ్, యడ్ల బాష తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు పాడేరు జనసేన ఘన నివాళులు



శతఘ్ని న్యూస్: పాడేరు: రాజ్యాంగ నిర్మాత, భారత దేశ భాగ్య విధాత, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నివాళులు అర్పిస్తూ.. ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొర్ర రాజు జనసేన పార్టీ నాయకులు జాగరపు పవన్ పాల్గొనడం జరిగింది.

## అంబేద్కర్ ఆశయాలు అనుచరణీయం



శతఘ్ని న్యూస్: రాజంపేట: అంబేద్కర్ ఆశయాలు అ ను చ ర ణీ య మ ని జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య పేర్కొన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని రాటాల రామయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాటాల రామయ్య ఆయన మాట్లాడుతూ.. అంటరాని అణగారిన వర్గాలు రాజ్యాంగం రచించడంలో అంబేద్కర్ ప్రధాన పాత్ర పోషించారన్నారు. అంబేద్కర్ యొక్క ఆశయాలను సిద్ధాంతాలను గౌరవిస్తూ, రాజకీయ పార్టీలు నడుపుతున్న కొంతమంది నాయకుల్లో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ముందుంటారన్నారు. అణగారిన వర్గాలు ఇప్పటివరకు రాజ్యాధికారం పొందని వర్గాలకు మంచి జరగాలంటే జనసేన, టీడిపి బిజెపి, ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం గ్రామంలో మహాకూటమి ఎన్నికల ప్రచారం




శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం: అన్నవరం గ్రామంలో కూటమి బలపరిచిన జనసేన అభ్యర్థి నిమ్మక జయకృష్ణని గెలిపించవలసిందిగా ఆదివారం మహాకూటమి నేతలు ఓటర్ మహా మహాశయులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు "గర్భాన సత్తిబాబు", పాలకొండ మండల పార్టీ అధ్యక్షులు గండి రామనాయుడు బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు శ్రీమతి తాడంగి సునీత, టిడిపి నాయకులు శ్రీమతి మోజోరు తేజవతి, జనసేన పాలకొండ మండల పార్టీ అధ్యక్షులు మిడితాన ప్రసాద్, స్థానిక , జనసేన నాయకులు, తదితర బిజెపి జనసేన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు బిజెపి నాయకుల ఘననివాళి

శతఘ్ని న్యూస్: రేపల్లె: భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకుని రేపల్లె పట్టణంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పిన్ని సాంబశివరావు, సురేష్ మోర్ల కృష్ణ ప్రసాద్, కిషోర్ బాబు, అబ్దుల్ ముజీబ్, తాను నాగేంద్ర లు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తున్న పార్టీ, భారతీయ జనతా పార్టీ అని నరేంద్ర మోడీ కూడా అంబేద్కర్ ఆశయ బాటలో దేశాన్ని పరిపాలిస్తున్నారని వారు పేర్కొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 15 ఏప్రిల్ 2024









## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతికి యల్లటూరు ఘన నివాళులు

శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం: ఊటుకూరు పంచాయతి కోండ్లోపల్లె హరిజనవాడ గ్రామంలో జనసేన పార్టీ నాయకులు నంద్యాల హరి మరియు గ్రామ ప్రజల ఆద్వర్యంలో బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థుల ఆహ్వానం మేరకు రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు గారు ముఖ్య అతిథిగా పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాజంపేట పట్టణం ఆర్ అండ్ బి బంగ్లా దగ్గర వున్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జనసేన పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయంతి కార్యక్రమం గ్రామస్థుల మద్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు వచ్చే ఏడాది ఈ గ్రామంలో విగ్రహం ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చారు. నిరక్షరాస్యత, కటిక పేదరికంతో, ఆకలితో అలమటిస్తున్న అభాగ్యులెందరో గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా అంధకారంలోనే జీవిస్తున్నారని వారిని ఆ చీకటి నుండి విముక్తి చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దేశంలోని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు, భారత రాజ్యాంగ రూపకర్త, భారత తొలి న్యాయ శాఖ మంత్రి భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా రాజంపేట జనసేన పార్టీ తరఫున ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వెలగచర్ల గణేష్, మళ్ళి, అవైరు, ఏనుగుల మల్లి, ముత్యాల చలపతి, మన్నేరు సూరిబాబు, నామాల శంకరయ్య, పూల నరసింహులు, చోడరాపు రమేష్, అంద్యాల హరి, నంద్యాల నరసింహులు, నంద్యాల సుబ్రమణ్యం, నంద్యాల పెంచలయ్య, నంద్యాల ఉమాకాంత్, సాయి కోడూరు, అర్జున్, సాయికృష్ణ, నంద్యాల నంద, కోలాటం హరికృష్ణ, ప్రశాంత్ భారతాల, పూల మురళి, గాజుల మల్లికార్జున, ముత్యాల చలపతి, మాజీ జెడ్పీటీసీ యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, నాసర్ ఖాన్, పత్తి నారాయణ, నారదాసు రామచంద్ర, క్రిష్ణయ్య, మౌల, రాజా ఆచారి, శెట్టం రవి తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న బత్తుల



శతఘ్ని న్యూస్: రాజానగరం: దళిత, బహుజన వర్గాల ఆశాజ్యోతి, న్యాయకోవిదులు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్" గారి జయంతి సందర్భంగా కోరుకొండ మండలం గాడాల గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాజానగరం నియోజకవర్గం జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## తోట ఓబులేసు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



శతఘ్ని న్యూస్: సింగనమల: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జనసేన పార్టీ సింగనమల మండల అధ్యక్షుడు తోట ఓబులేసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జనసేన పార్టీ సింగనమల మండలం నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. తోట ఓబులేసు మాట్లాడుతూ భారత రాజ్యాంగ సభలో అనేకమంది సభ్యులు ఉన్నప్పటికీ, రాజ్యాంగ రచనా భారం డా. బి. ఆర్. అంబేద్కర్ పైనే ఎక్కువుగా పడింది. అంబేద్కర్ కు ఇంగ్లిష్ భాషపై బాగా పట్టు ఉండటం, అనేక పుస్తకాలు చదివి ఉండటం, అణగారిన వర్గాల వారి సమస్యలు గురించి ఆయనకు లోతైన అవగాహన ఉండటం, చివర్లో రాజ్యాంగ సభలో పలువురు కీలక సభ్యులు వివిధ కారణాలతో రాజ్యాంగ రచనలో చురుకుగా లేక పోవడం వంటి వాటి వల్ల అంబేద్కర్ రాజ్యాంగ రచనలో కీలక పాత్రను పోషించారు. అందుకే ఆయనను భారత రాజ్యాంగ నిర్మాత లేదా భారత రాజ్యాంగ పిత అని పిలుస్తారు.ఆయన అభివృద్ధికి ఆటంకమైన అంటరానితనాన్ని నిషేధిస్తూ రాజ్యాంగంలో రక్షణ కల్పించారు. స్వేచ్ఛ సమానతలు.. విద్యా హక్కు.. మతస్వేచ్ఛ.. ఓటు హక్కు ఇలా అనేక అంశాలను రాజ్యాంగంలో పొందుపరిచారు. బడుగు బలహీన వర్గాల వారు పాలకులుగా రాణించాలని.. అప్పుడే సామాజిక, ఆర్థిక అసమానతలు రూపు మారతాయని అంబేద్కర్ గారి కల అని తోట ఓబులేసు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు తోట రామ్మోహన్, సాయి శంకర్, మధు శేఖర్, కిరణ్ కుమార్ మధు, శీను తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు వరదయ్య పాలెం జనసేన కమిటీ ఘన నివాళులు



శతఘ్ని న్యూస్: సత్యవేడు నియోజకవర్గం: జనసేన ఇంచార్జ్ కొప్పల లావణ్య కుమార్ ఆదేశాలు మేరకు వరదయ్య పాల్లెం మండల అధ్యక్షులు అంబటి చిరంజీవి యాదవ్ అధ్వర్యంలో సంయుక్త కార్యదర్శి తడ పృధ్వీ రాజ్ అధ్యక్షతన వరదయపాలెం మండలం, బతలవల్ల పంచాయతీ చేదులపకం గ్రామంలో డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం, ఉపఅధ్యక్షుడు తులసి రామ్ మండల నాయకులు కుల శేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు వసంత్ కుమార్, కేశవలు, వెంకటేష్, సంయుక్త కార్యదర్శులు పృధ్వి, మునిరత్నం, జనసేన నాయకుడు దినేష్, కార్యకర్తలు కుమార్, తడ మురళి, వినోద్, తడ అనిల్, సతీష్, తడ ఈశ్వర్, చరణ్, తడ చందు, చక్రి, సిసింద్రీ, గోపి, పచ్చయ్య, తిరుపాల్ పాల్గొన్నారు.

## సింగనమల జనసేన ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



శతఘ్ని న్యూస్: సింగనమల నియోజకవర్గం: బుక్కరాయసముద్రం మండలంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిచడం జరిగింది. అంబేద్కర్ గారి ఆశయాలు సిద్దంతాలు ఎల్లవేలలా కొనసాగించాలి. ఈ కార్యక్రమములో నియోజకవర్గ ఇంచార్జి కొరకు మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యాయులు అంకె ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి చొప్ప చంద్ర, జిల్లా సంయుక్త కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, కృష్ణమూర్తి, జిల్లా కార్యక్రమల కమిటీ సబ్యులు సంతోష్ మరియు బుక్కరాయసముద్రం కన్వీనర్ ఎర్రి స్వామి, నార్పల మండల అధ్యక్షులు రామకృష్ణ, నియోజకవర్గ నాయకులు సాకే మునీంద్ర, తోట మోహన్, శ్రీకాంతరెడ్డి, తాహిర్, గార్ల దిన్నె మండల ఉపాధ్యక్షులు సోము, కార్యకర్తలు తేజ, రాజేష్, రవి తదితరలు పాల్గొన్నారు.

## అంభేడ్కర్ ఆశయసాధనకు జనసేన కృషి




శతఘ్ని న్యూస్: గుంటూరు: దళితజాతి పితామహుడు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంభేడ్కర్ ఆశయసాధనకు జనసేన పార్టీ కృషి చేస్తుందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. అంభేడ్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఏప్రిల్ 14 అనేది క్యాలెండర్ లో ఒక తేదీ మాత్రమే కాదని, సామాజికన్యాయం, సమానత్వానికి అంకితమైన ఒక కారణజన్ముడుని స్మరించుకునే సందర్భమన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికై తన జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అంభేడ్కర్ అంటూ ఆళ్ళ హరి కొనియాడారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 15 ఏప్రిల్ 2024




## డా.బి.ఆర్.అంబేద్కర్ జీవితం అందరికీ స్పూర్తిదాయకం



శతఘ్ని న్యూస్: ఏలూరు: ప్రపంచ గొప్ప మేధావులలో ఒకరిగా, ప్రపంచానికే స్ఫూర్తిప్రదాతగా నిలిచిన డా.బి.ఆర్. అంబేద్కర్ భారతీయునిగా జన్మించడం భారతీయులు చేసుకున్న అదృష్టమని ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు పేర్కొన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఏలూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు రాజ్యాంగం మీద జరుగుతున్న దాడులను వ్యతిరేకించాలి. ప్రజల్ని చైతన్య పరచాలి. ప్రజలకు రాజ్యాంగం పట్ల అవగాహనపై మన రాజ్యాంగాన్ని మనం కాపాడుకునే శక్తివంతమైన చైతన్యం అందించే దిశగా మా అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆలోచనలను, ఆశయాలను దీనికి జోడించి రాబోయే తరానికి ఈ నవ సమాజ నిర్మాణం లో భాగంగా అందరం కూడా భాగస్వాములు కావాలని అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందాలని జనసేన పార్టీ ఎప్పుడూ కృషి చేస్తుందని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. దేశంలోని సంపద, విజ్ఞానం, సామాజిక న్యాయం, అందరికీ సమానంగా అందాలని అంబేద్కర్ ప్రవచించిన ఆదేశిక సూత్రాలకు అనుగుణంగానే జనసేన పార్టీ ఆవిర్భవించిందన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు అందాలనే ఆయన ఆశయాలను జనసేన పార్టీ తరుపున ముందుకు తీసుకెళ్తామన్నారు. అనంతరం 3వ డివిజన్ పరిధిలోని నవాబు పేట, మారుతి నగర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్, జనసేన పార్టీ నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి కావూరి వాణిశ్రీ, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, కార్యదర్శులు కందుకూరి ఈశ్వరరావు, బొత్స మధు, కుర్మా సరళ, ఎట్రించి ధర్మేంద్ర, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, మీడియా ఇంచార్జ్ జనసేన రవి, చిత్తరి శివ, కోలా శివ, నాయకులు అగ్గాల శ్రీనివాస్, రెడ్డి గౌరీ శంకర్, వీరంకి పండు, నూకల సాయి ప్రసాద్, బోండా రాము నాయుడు, బుద్ధా నాగేశ్వరరావు, రామ్మోహన్ రావు, జగ్గా లక్ష్మి మోహన్ రావు, బెజవాడ నాగభూషణం, కొనికి మహేష్, రాచప్రోలు వాసు, రండీ దుర్గాప్రసాద్, వంశీ, వాసు నాయుడు, పవన్, దుర్గారావు, కృష్ణ, ప్రసాద్, వీరమహిళలు జొన్నలగడ్డ సుజాత, కొసనం ప్రమీల, గాయత్రి, గిడుతూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహన్ రెడ్డి పై జరిగిన రాళ్ల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం




శతఘ్ని న్యూస్: అనంతపురం: సీఎం జగన్మోహన్ రెడ్డి గారి పైన జరిగిన రాళ్ల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం, త్వరగా కోలుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నాం. అప్రజా స్వామిక సంఘటనకు కారకులైన వారిని తక్షణమే గుర్తించి, వారిపైన కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అని అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి పేర్కొన్నారు. జయరాం రెడ్డి ఆదివారం మీడియా ముఖంగా మాట్లాడుతూ.. సాక్షాత్తు సీఎం పైనే రాళ్ల దాడి చేసి హతమార్చాలనుకున్నారంటే? సామాన్య ప్రజలకు రాష్ట్రంలో భద్రత ఉందా? ఈ సంఘటన ద్వారా రాష్ట్రంలో "లా అండ్ ఆర్డర్" పూర్తిగా చీయించిపోయింది అనేది స్పష్టంగా అర్థం అవుతున్నది? జగన్మోహన్ రెడ్డి గారు సీఎంగా కొనసాగడానికి అనర్హుడని ఈ సంఘటన ద్వారా తేటతెల్లమైపోయింది. తక్షణమే ఈ సంఘటనకు నైతిక బాధ్యత వహించి రాష్ట్ర డీజిపి, ఇంటెలిజెన్స్ అన్ని భద్రతా విభాగాలకు చెందిన అధిపతులు పదవుల నుంచి వైదొలగాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన వైసీపీ మంత్రులు, నాయకులు కొంతమంది అధికారంలో మేమున్నాం, ఈ సంఘటనకు నైతిక బాధ్యత మీమే వహించాలని విచక్షణ మరిచి, ప్రతిపక్ష నాయకులైన జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని, చంద్రబాబు నాయుడు గారిని, బిజెపి పార్టీని ఎన్.డి.ఏ కూటమి విమర్శిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారంటే ఏ స్థాయికి దిగజారి రాష్ట్రంలో వైసిపి పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారో రాష్ట్ర ప్రజలారా మీరందరూ గమనించవలసిందిగా విజ్ఞప్తి. గతంలో కూడా చూసాం కోడి కత్తి సంఘటన, వివేకానంద రెడ్డి హత్య సంఘటనల అంశాన్ని వాడుకొని 2019 ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన విధంగానే నేడు కూడా మరొక మారు అధికారంలోకి రావాలని చూస్తున్నారేమో!! అని రాష్ట్ర ప్రజలు భావించిన పరిస్థితులు కనబడుతున్నాయి. ఈ సంఘటనకు పాల్పడిన వారిని గుర్తించి వారి పైన తగిన చర్యలు తీసుకోకుండా? ప్రతిపక్షాలను విమర్శించడం దారుణమైన దుర్మార్గమైన, నీచమైన, పిరికి చర్యగా మేము భావిస్తున్నాం. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారిని తప్పుడు ఆరోపణలు చేస్తూ విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని తెలియజేస్తున్నాం. ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేస్తున్నాం తక్షణమే రాష్ట్ర డి జి పి పైన ఇంటెలిజెన్స్, అన్ని భద్రత విభాగాలకు చెందిన అధిపతుల పైన తగిన చర్యలు తీసుకుని, రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ను పరిరక్షించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నానని పేర్కొన్నారు.

## జేరిపోతుల సనత్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



శతఘ్ని న్యూస్: భారతరత్న, నవ భారత రాజ్యాంగ నిర్మాత బోధిసత్వ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ సేవా సంఘం- జేరిపోతుల సనత్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య అతిధులుగా ఆపిల్ బాలు అన్న పాల్గొని భూపాలపల్లి లోని అన్ని హాస్పిటల్స్ లో రోగులకు ఆపిల్స్, దానిమ్మ, అరటి పండ్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం భూపాలపల్లి లోని అక్షర స్వచ్చంద సేవ సంస్థ లోని వృద్ధులలకు కూడా పండ్ల పంపిణి చేసారు. ఈ సందర్బంగా సనత్ కుమార్ మరియు ఆపిల్ బాలు మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఈ విధంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని యువత అంబేద్కర్ సూచించిన మార్గంలో ముందుకు నడిచి దేశ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సంఘం జిల్లా నాయకులు శీలపాక హరీష్, సెగ్గం రాజుకుమార్ నేత రమేష్, సురేష్, క్రాంతి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ల ఆధ్వర్యంలో డా. బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులు



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ 133వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహనికి తెలుగుదేశం కార్యనిర్వాహకకార్యదర్శి మెట్ల రమణ బాబు పూలమాలలు వేసినివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోఏ ఎమ్ సి మాజీ చైర్మన్ అల్లాడ సోంబాబు, రాష్ట వాణిజ్య విభాగం అధికార ప్రతినిధికర్రి రామస్వామి (దత్తుడు ) నల్లా మల్లిబాబు, దున్నాల దుర్గ, బత్తులసాయి, మాకి రెడ్డి పూర్ణిమ వున్నారు.

## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన టీడీపీ అభ్యర్థి అయితా బత్తుల



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం నియోజకవర్గం ఈదరపల్లి గ్రామంలో 133వ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి అయితా బత్తుల ఆనందరావు, జనసేన నాయకులు ఇసుక పట్ల రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.


## అంబేద్కర్ జయంతి సందర్భంగా కోటపాడు గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు



శతఘ్ని న్యూస్: నంద్యాల జిల్లా, కొలిమిగుండ్ల మండలం, కోటపాడు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కోటపాడు గ్రామం ఎస్సీ కాలనీ వారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ దళితుల సంఘం నాయకులు, నామాల సురేంద్ర, అశోక్, మధు, కుమార్, పార్థు, శివ, నరేంద్ర, దామోదర్, కార్తీక్, దినేష్, మధు, చరణ్, జస్వంత్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 15 ఏప్రిల్ 2024




## కొట్టు విజన్ డబ్బు పైనే: బొలిశెట్టి

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: మంత్రి కొట్టు విజన్ అంతా డబ్బు చుట్టే తిరుగుతుందని, ఏ విధంగా డబ్బు సంపాదించాలో ఆలోచనల చుట్టూ తిరుగుతుందని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ విమర్శించారు. తాడేపల్లిగూడెం లోని 15వ వార్డు సావిత్రి పేటలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి జనసేనలోకి చేరిక సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను మున్సిపల్ ఉన్న సమయంలో పట్టణ ప్రజలకు రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు కావాలని స్థలం విషయంలో ఉన్న అడ్డంకులు తొలగించి ముందుకు తీసుకు వెళ్తే దాని ఏర్పాటుకు కాంట్రాక్టర్ తో బేరం కుదరక కొట్టు ముందుకు వెళ్ళనివ్వలేదన్నారు. తాము వస్తే రౌడీయిజం అని చెప్పుకుంటున్న మంత్రికి తాను చైర్మన్ గా ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధి చేశాను గుర్తులేదా అన్నారు. తాము రౌడీలను కాదని ప్రజల రక్షకులమని పేర్కొన్నారు. నిజంగా రాజకీయ రౌడీ మంత్రి అన్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి బొలిశెట్టి శ్రీనివాస్ తోట గోపి ఆధ్వర్యంలో పత్యాల వెంకటేశ్వరరావు బ్రదర్స్, దూద్ భాష, పజ్జారి శ్రీనివాస్, మెరుగు రాజగోపాల్, వైసిపి సేవాదళ్ అధ్యక్షుడు దస్తగిరి, మల్లిక అబ్బాస్, గూడూరి శివప్రసాద్ లు జనసేన కండువా కప్పుకున్నారు.

## తాడేపల్లిగూడెం, 11వ వార్డులో బొలిశెట్టి ప్రచారం



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: ఆదివారం ఉదయం తాడేపల్లిగూడెం 11వ వార్డులో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ ప్రచారంలో భాగంగా వార్డులో అందరి ఇంటికి వెళ్లి, బొలిశెట్టి శ్రీనివాస్ (గాజు గ్లాస్ గుర్తుకి)కి ఓటు వేయమని, పార్లమెంట్ అభ్యర్థి శ్రీనివాస్ వర్మ (కమలం గుర్తుకి)కి ఓటు వేయమని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా తాడేపల్లిగూడెంనియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ వల వల మల్లికార్జునరావు, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ తనయులు బొలిశెట్టి రాజేష్, తెలుగుదేశం సీనియర్ నాయకులు తోట గోపి తనయులు తోట రాజా, పట్టణ అధ్యక్షులు రాంపండు, యువత అధ్యక్షులు ఎరుబండి సతీష్, యాదాల శివాజీ, మైలవరపు రాజేంద్రప్రసాద్, మైలవరపు కృష్ణ ప్రసాద్, నీలాపాల దినేష్, చాపల రమేష్, ముఖేష్, రమణ, పట్టణ వీరామహిళ అధ్యక్షురాలు వెజ్జు రత్నకుమారి, అడపా జమున, కటికిరెడ్డి కళ్యాణి, చిన్ని, మధుశ్రీ నాయుడు, పిడుగు రామ్మోహన్, బీజేపీ రంగారావు, కుమార్, ఉప్పు కృష్ణ, సాయి, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

## నాడు కోడి కత్తి- నేడు గులక రాయి- ప్రజలు గమనిస్తున్నారు జగన్ రెడ్డి!



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా: నాడు కోడికత్తి డ్రామా.. నేడు గులకరాయి... అయినా మీకు వచ్చే ఎన్నికల్లో ఓటమి ఖాయం అంటూ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనంద రావు అన్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. జగన్ హత్య యత్నం అంటూ వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాను. నాలుగు సార్లు పవర్ కట్ అయ్యింది. ముఖ్యమంత్రి పర్యటన లో ఈ విధంగా నిర్లక్ష్యం వహించిన విద్యుత్ అధికారులును సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బుల్లెట్ ప్రూఫ్ల అడ్డుపెట్టక పోవడానికి కారణం ఏమిటి. వెంటనే పోలీస్ ఉన్నతా ధికారులను విధుల నుంచి తప్పించాలని అనందరావు అన్నారు. వైసీపీ కు చెందిన అవుతు శ్రీధర్ రెడ్డి నాలుగు రోజుల్లో సంచలనం అవుతుందని చెప్పాడు. ముందుగా ఎలా తెలిసింది. దాడి జరిగిన 10 నిమిషాల్లో ప్ల కార్డ్స్ తో నినాదాలు ఎలా చేయగలిగారు అని అనందరావు ప్రశ్నించారు. గొడ్డలి పోటును గుండె పోటుగా మార్చిన వ్యక్తులు కు ఈ సంఘటన పెద్ద వింత కాదన్నారు. ఈ సమావేశం లో అల్లాడ స్వామినాయుడు, తిక్కిరెడ్డి నేతాజీ, కంచిపల్లి అబ్బులు, గారపాటి మార్తండ, తాళబత్తుల అప్పలాచార్య లు, ఆవుపాటి గోపాలం, చేబ్రోలు నాగేశ్వర రావు, వల వల శివరావు, కంచిపల్లి అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహన్ని ఆవిష్కరించిన బొమ్మిడి నాయకర్

శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో బాబా సాహెబ్ డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం పెదమైనవాని లంక గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించిన టీడీపి, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్, సతీమణి శ్రీమతి సునీత, వారి కుమార్తె చిరంజీవి శ్రీయ మరియు వారి కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో వర్ధనపు ప్రసాద్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు సతీష్, గుబ్బల మార్రాజు, గన్నాబత్తుల వల్లభరావు, నిప్పులేటి తారకరామారావు, కూనపరెడ్డి రామకృష్ణ, కుసుమ కిరణ్, బెల్లంకొండ నాయుడు, రాజీవ్, పాకెర్ల కిరణ్, కప్పల నిఖిల్ మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



## మైలవరం జనసేన ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

శతఘ్ని న్యూస్: మైలవరం: జనసేన పార్టీ ఆధ్వర్యంలో మైలవరం మెయిన్ రోడ్ లో గల అంబేద్కర్ మరియు బాబు జగజ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషిని, రాజ్యాంగాన్ని రచించడంలో ఆయన పాత్రను కొనియాడారు. నేటి యువతకు ఆయన జీవితం మార్గదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ పురమ సతీష్, జనసేనపార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య, ఉపాధ్యక్షులు పడిగెల ఉదయ్, మండల నాయకులు ఆకుతోట ఈశ్వర్, చంద్రాల మురళీకృష్ణ, టౌన్ ఉపాధ్యక్షులు రవితేజ, నాయకులు తోట మాధవరావు, ఈత కొట్టు నాని, మాదినేని చిన్న రామారావు, నాగులూరి నారాయణరావు, శివరాం ప్రసాద్, చలకంటి వెంకయ్య, దద్దనాల సత్యనారాయణ, మర్రి కొండలరావు, సాయి, ఆనం నవీన్, ఆనం గోపాలరావు, లేళ్ల జగదీష్, పుచ్చకాయల చైతన్య, శ్రీకాంత్, ఆకుతోట వెంకటేశ్వరరావు, తోట మురళి, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.




శతఘ్ని న్యూస్ వాట్సప్ నంబర్: +91 9440176789

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 15 ఏప్రిల్ 2024








## విజయనగరం గ్రామంలో పవన్అన్న, ఉదయ్అన్నలకు మద్దతుగా ప్రచారం



శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజవర్గం: పిఠాపురం నియోజకవర్గం, గొల్లప్రోలు మండలం విజయనగరం గ్రామానికి చెందిన జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు ఆదివారం పిఠాపురం శాసనసభ నియోజకవర్గం నుండి జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల ఉమ్మడికూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న కొణిదల పవన్ కళ్యాణ్ కు, కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి జనసేన, తెలుగుదేశం, బిజెపి ఉమ్మిడికూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ కి మద్దతుగా విజయనగరం గ్రామంలో హరిజనపేట కాలనీలో ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహించారు. ముందుగా హరిజనపేట కాలనీ నందు గల బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూవ్వులమాలను వేసి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు, గొల్లప్రోలుమండల జనసేన ప్రసార కమిటీ సభ్యులు శివకోటి అచ్చారావు అధ్యక్షతన ప్రచారం ప్రారంభించారు. అనంతరం విజయనగరం గ్రామంలో గల హరిజనపేట కాలనీ నందు ఇంటిఇంటికి వెళ్ళి జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు జనసైనికులు విజయనగరం గ్రామంలో గల ఓటర్లు గాజుగ్లాసు పై ఓటు వేసి జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని గెలిపించుకొంటే పిఠాపురం నియోజవర్గాన్ని ఎలా అభివృద్ధి చేసుకొవచ్చో ఓటర్లు కు తెలియజేశారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో విజయనగరం గ్రామ ఓటర్లులను తమకు గల 2 ఓట్లును గాజుగ్లాసు గుర్తులపై వేసిపిఠాపురం నియోజకవర్గం శాసనసభ్యునిగా కొణిదల పవన్ కళ్యాణ్, కాకినాడ పార్లమెంట్ సభ్యునిగా తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించమని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ వ్యక్తిగతంగా ప్రతి వాటరుని కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయనగర గ్రామ జనసేన నాయకులు కార్యకర్తలు దెయ్యాల అప్పారావు, శివకోటి కృష్ణ శివకోటి మరిడియ్య, దెయ్యాల రామకృష్ణ, శివకోటి కళ్యాణ్, దెయ్యాల సుబ్బారావు, శివకోటి బాలకృష్ణ, వాతాడ శ్రీను, శివకోటి కామేశ్వరరావు, శివకోటి రామకృష్ణ, దుర్గాడ గ్రామ జనసేననాయకులు దేశిలింక భాస్కరరావు, మేడిబోయిన సత్యనారాయణ, రావుల తాతారావు, ఆకుల వెంకటస్వామి, శాఖ సురేష్, కొప్పన రమేష్ దూళ్ళ శివగంగ, కొప్పుల చక్రదరుడు, వెలుగుల వాసు, జ్యోతుల గోపి, పోతుల అప్పన్న, చేశెట్టి వీరభద్రుడు, కొటికలపూడి చక్రధరుడు, పసగడుగుల నాగు, జ్యోతుల రాము, కొరకుప్ప కామరాజు, జ్యోతుల వీరబాబు, మంతెన గణేశు, జ్యోతుల శివ, సాధనాల చంటిరాము, కీర్తి సత్తిబాబు, ఇంటి సూరి, ఆకుల దొరబాబు, మేడిబొయిన శ్రీను, వెలుగుల వాసు, ఇప్పర్తి శ్రీను, విప్పర్తి ఏసుబాబు, బోడపాటి అప్పారావు, పెదపాటి కామరాజు, బత్తిన లోవరాజు, మందపల్లి అప్పలకొండ, ఇప్పర్తి సోమరాజు తదితరుల పాల్గొన్నారు.

## బొమ్మగానిపల్లి గ్రామంలో ఇంటింటా టిడిపి, జనసేన ఉమ్మడి ప్రచారం



శతఘ్ని న్యూస్: బ్రహ్మసముద్రం మండలం(బొమ్మగానిపల్లి): కళ్యాణదుర్గం నియోజకవర్గం, బ్రహ్మసముద్రం మండలం, బొమ్మగానిపల్లి గ్రామంలో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుకి మద్దతుగా వారి కుటుంబ సభ్యులతో కలిసి ఇంటింటా టిడిపి, జనసేన ఉమ్మడి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తరపున మండల అధ్యక్షులు శ్రీరాములు, జనసేన పార్టీ తరపున మండల అధ్యక్షులు అంజినేయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అమిలినేని సురేంద్రబాబు గారి అల్లుడు ధర్మతేజ గారు & జనసేన పార్టీ ఇంచార్జ్ బాల్యం రాజేష్ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ ప్రచారంలో ఇంటింటికి మేనిఫెస్టో అంశాలను, మహాశక్తి పథకాలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం జనసేన వీరమహిళలు షేక్ తార, మమత, కల్పన, క్రమశిక్షణ కమిటీ సభ్యులు గంగరాజు, పట్టణ అధ్యక్షులు వంశీకృష్ణ, కుందుర్పి మండల అధ్యక్షులు జయకృష్ణ, శెట్టూరు మండల అధ్యక్షులు కాంత్ రాజు, ఉపాధ్యక్షులు చెర్లోపల్లి రామలింగ, కళ్యాణదుర్గం మండల ప్రధాన కార్యదర్శులు కార్తీక్, అనిల్ పాల్యం, చిత్తప్ప, నియోజకవర్గ జనసేన పార్టీ మీడియా ఇంచార్జ్ రాయుడు, జనసైనికులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## యు.పి.రాజు ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



శతఘ్ని న్యూస్: రాజాం నియోజకవర్గం: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు జనసేన పార్టీ కార్యాలయంలో రాజాం నియోజకవర్గం నాయకులు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి యు.పి. రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఒమ్మి గ్రామంలో జనసైనికులు ఆహ్వానం మేరకు అంబేద్కర్ జయంతి వేడుకుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యు.పి.రాజు మాట్లాడుతూ అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందాలనే ఆయన ఆశయ సాధన కోసం జనసేన పార్టీ కృషి చేస్తుందని అన్నారు.అనంతరం టీడీపీ జనసేన బీజేపీ కూటమి అభ్యర్థి కొండ్రు మురళీ మోహన్ గారి ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి వద్ద జరిగిన జయంతి వేడుకుల్లో పాల్గొని ఆ మహనీయునికి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులతో పాటు జనసేన నాయకులు మీసాల రాంబాబు కృష్ణ నాగరాజు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## తుని జనసేన ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

శతఘ్ని న్యూస్: తుని: భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, తుని నియోజకవర్గం కోటనందూరు, ఇందుగపల్లి, బొద్దవరంలో పూల మాలలు, పాలభిషేకం చేసి, నివాళులు అర్పించిన తుని నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అంకారెడ్డి రాజా శేషు, కోటనందూరు మండల వైస్ ప్రెసిడెంట్ నక్కా రామకృష్ణ, కోటనందూరు మండల నాయకులు అల్లవరపు సురేష్, అల్లు రాజు బాబు, పచారీ అచ్చురాజు, సతీష్, అమలకంటి తాతాజీ, జై భీమ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 15 ఏప్రిల్ 2024





## భారతదేశ అభ్యున్నతికి అంబేద్కర్ సేవలు అజరామరమైనవి: వాసగిరి మణికంఠ



శతఘ్ని న్యూస్: గుంతకల్ నియోజకవర్గం: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సేవా సమితి గుంతకల్ పట్టణం, బెంచికొట్టాల వారి ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా రక్తదాన శిబిరం మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న గుంతకల్ నియోజకవర్గం నిరసన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట వాసగిరి మణికంఠ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, తర్వాత మెగా రక్తదాన శిబిరంలో తానే స్వయంగా రక్తదానం చేసి తర్వాత అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గారు తన అద్భుతమైన ప్రతిభతో భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి, భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లడానికి కారణమైన మహనీయుడు, అనగారిన వర్గాల అభివృద్ధికి, అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అజరామరమైనవి. ఆయన స్ఫూర్తిని, చూపిన మార్గాన్ని భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్క పౌరుడు కొనసాగించాలని, ఆయన రాజ్యాంగం ద్వారా అందించిన విలువలను కాపాడుకుంటే ప్రజాస్వామ్యం నిలబడుతుంది. అలా కాకుండా పదవులు ఉన్నాయనే అహంకారంతో రాజకీయ నాయకులు వ్యవస్థలను నిర్వీర్యం చేస్తే భావితరాలకు అన్యాయం చేసిన వాళ్లమవుతాం. స్వాతంత్రం కోసం మన పెద్దలు ఎన్నో త్యాగాలు చేశారు. వారి పోరాటాల స్ఫూర్తిని భావితరాల్లో నింపాలి అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు పవర్ శేఖర్, కృష్ణ, మంజునాథ్, పామయ్య, ధనుంజయ, శేఖర్, రమేష్ రాజ్, సుబ్బయ్య, ఆటో రామకృష్ణ, అమర్నాథ్, కొనకొండ్ల శివ, రమేష్ రాజ్, పర్శ, సూరి, కథల వీధి అంజి, సందీప్, అల్లు రవి, అనిల్ కుమార్, రామకృష్ణ(పుష్ప )పెద్ద ఎత్తున అంబేద్కర్ యువజన సేవా సమితి సభ్యులు, జనసేన పార్టీ నాయకులు, నిస్వార్ధ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ ఎందరికో స్ఫూర్తి!




శతఘ్ని న్యూస్: డోన్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎందరికో స్ఫూర్తి ఆ రోజుల్లోనే ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించి ప్రపంచములోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగమును రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమానికి డోన్ బిజెపి టిడిపి జనసేన త్రిముఖ కూటమి ఎంఎల్ఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కుమారుడు కోట్ల రాఘవేంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కోట్ల రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తాం అని పేర్కొన్నారు. బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేర్కొన్నట్లు దేశం అభివృద్ధి చెందాలంటే రంగుల గోడలు, అద్దాల మేడలు, ఎత్తైన భవనాలు కాదు నిర్మించాల్సింది పౌరులు యొక్క అభివృద్ధి జరిగినప్పుడే నిజమైన పౌరుల అభివృద్ధి జరిగినట్లు అని పేర్కొన్న మాట వాస్తవం. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ అన్ని రకాల వర్గాల పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడమే దీనికి ఉదాహరణ అని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి డోన్ అసెంబ్లీ కన్వీనర్ సందు వెంకట రమణ, జిల్లా కార్యదర్శి వడ్డే మహారాజ్, జనసేన నాయకులు బ్రహ్మం, చరణ్, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు హేమ సుందర్ రెడ్డి,జిల్లా ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరణి చంద్ర శేఖర్, అధ్యక్షులు భరణి రమేష్, ఓబీసీ మోర్చ నాయకులు కే సి మద్దిలేటి, రాఘవేంద్ర ఆచారి, డోన్ మండల అధ్యక్షులు రవికుమార్, రాజశేఖర్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్మీ రామయ్య, నాగార్జున, ఇతర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరాయకొండ మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



శతఘ్ని న్యూస్: కొండపి నియోజకవర్గం, సింగరాయకొండ మండలంలో జనసేన, టిడిపి, బిజెపి మూడు పార్టీలు ఆధ్వర్యంలో డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, సింగరాయకొండ మండల అధ్యక్షులు ఐయినాబత్తిన రాజేష్, జరుగుమల్లి మండలం అధ్యక్షులు గూడా శశిభూషణ్, పొన్నలూరు మండలం నాయకులు కర్ణ తిరుమలరెడ్డి, టంగుటూరు మండలం నాయకులు అత్యల సురేష్ బాబు, మరిపూడి మండలం నాయకులు ఆనంద్, కొండపి మండలం నాయకులు వీర బ్రహ్మయ్య మూడు పార్టీల మండల మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు జనసేన నేతల ఘన నివాళులు




శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, భారత రాజ్యాంగ నిర్మాత, బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో అమలాపురం పట్టణం పలు వార్డుల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జనసేన నాయకులు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి చిక్కాల సతీష్, ఆకుల బుజ్జి, పిండి రాజా, గొలకోటి విజయలక్ష్మీ, గండి స్వామి, గుమ్మళ్ళ తాతయ్య కాపు, అర్లపల్లి దుర్గ, కారెం వెంకట్రావు, లింగోలు కృష్ణ, నాగిరెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తగరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు




శతఘ్ని న్యూస్: హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ తగరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తగరపు శ్రీనివాస్ మాట్లాడుతూ యావత్ భారత దేశానికి ఆ మహనీయుడు చేసిన సేవలు స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లెల సంతోష్ ఉపాధ్యక్షుడు కొలుగూరి అనిల్, మొలుగూరి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ములకలపల్లి జనసేన కార్యాలయంలో అంబేద్కర్ కు ఘన నివాళులు



శతఘ్ని న్యూస్: తెలంగాణ: భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట నియోజకవర్గం, ములకలపల్లి మండల జనసేన పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు తాటికొండ ప్రవీణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గరికే రాంబాబు, మండల సహాయ కార్యదర్శి బొక్క వెంకటేశ్వర్లు, మండల మైనార్టీ నాయకులు ఎస్ కే జాన్ పాషా గ్రామ కమిటీ నాయకులు గోపగాని సాయి ప్రకాష్, అలుగుల శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
సోమవారం, 15 ఏప్రిల్ 2024




# ప్రగతి నగర్ లో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకుల ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం నుండి ఉద్యోగ మరియు వ్యాపార రీత్యా హైదరాబాద్ లో నివసిస్తున్న జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలతో శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కళావేదిక, ప్రగతీ నగర్, హైదరాబాదు నందు ఆత్మీయ సమావేశం నిర్వహించి, రాబోయే ఎన్నికల్లో వారి మద్దతు కోరిన టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు, బీజేపీ ఇంఛార్జి పులపర్తి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీ కృష్ణ(చిన్న). అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ స్టార్ క్యాంపెయినర్ హైపర్ ఆది, మాజీ కేంద్ర మంత్రి ఉప్పలపాటి కృష్ణంరాజు మేనల్లుడు నరేంద్ర వర్మ, కూకట్పల్లి జనసేన ఇంఛార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, వినోద్ వర్మ మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## నరసాపురం పట్టణం 8, 9 వార్డులలో మనకోసం మన నాయకర్ కార్యక్రమం

శతఘ్ని న్యూస్: నరసాపురం పట్టణం, 08 మరియు 09 వార్డులలో మనకోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ సతీమణి శ్రీమతి సునీత మరియు వారి కుమార్తె చిరంజీవి శ్రీయ మరియు వారి కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జీ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, కొల్లు పెద్దిరాజు, జక్కం శ్రీమన్నారాయణ, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, వాతాడి రమేష్, పోలిశెట్టి సాంబ, అంబటి అరుణ, కొప్పాడి కృష్ణవేణి, తోట అరుణ, కొణిదెల శ్రీను, పెద్ద సింగమని గౌరీ శంకర్, మల్లాడి శ్రీను, కొప్పాడి అనంత, మల్లాడి బాలు, పోతాబత్తుల శ్రీనివాస్, భూపతి నరేష్, అడ్డాల రమేష్, కంచర్ల నాగేశ్వరరావు, పోలిశెట్టి నాని, రామవరపు శ్రీరామ్, అడ్డాల రమేష్, సంగాని రాజు మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



## ప్రజా గళం ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న రెడ్డి అప్పల నాయుడు




శతఘ్ని న్యూస్: ఏలూరు నియోజకవర్గం: స్థానిక 6వ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్ లో ఉన్న ప్రేమాలయం రోడ్డు నందు ఏలూరు అసెంబ్లీ ఉమ్మడి కూటమి అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ప్రజా గళం" ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం, జనసేన, బిజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## తొండంగి మండల జనసేన పార్టీ సర్వసభ్య సమావేశం



శతఘ్ని న్యూస్: తొండంగి: జనసేన పార్టీ తొండంగి మండలం సర్వసభ్య సమావేశం పి ఈ చిన్నయ్యపాలెం గ్రామంలో చిన్నాయపాలెం గ్రామ అధ్యక్షుడు వీసం ఆనందరావు అధ్యక్షతన, మండల కార్యదర్శి కొమిరెడ్డి వీరబాబు, కొమ్మిన రాజేష్, యూత్ ప్రెసిడెంట్ మనం రవి పర్యవేక్షణలో సాయంత్రం మూడు గంటలకు మీటింగ్ జరిగింది. మీటింగ్ సభ అధ్యక్షత బెండపూడి నాయుడు తీసుకుని మీటింగ్ లో ఈ క్రింది అజెండా అంశాలు చర్చించారు. ఎంపీ అభ్యర్థి సూచన మేరకు గ్రామ స్థాయిలో ప్రతీ గడప గడపకు వెళ్లి ప్రచారం ఏ విధంగా చేయాలి అనే దాని మీద చర్చ, ప్రచార కమిటీ నియామకం ఎన్నుకోవడం. టిడిపి జనసేన పార్టీ ల మధ్యసయోధ్య కోసం ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గ్రామ అధ్యక్షులు జనసైనికులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకై సమిష్టిగా కృషి చేద్దాం – గాదె పృథ్వి



శతఘ్ని న్యూస్:స్టేషన్ ఘనపూర్: రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలని జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ మేధావి అన్నారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికై, నిమ్నజాతి హక్కులకై నిరంతరం పోరాడిన మహనీయులని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో ఎన్నో ఎదురుదెబ్బలు ఆటంకాలు ఎదురైనా భారత ప్రజల హక్కులకై అంబేద్కర్ కృషి చేసారని గుర్తుచేశారు. రాజ్యాంగ పరిరక్షణకై అన్నివర్గాలు సమిష్టిగా పోరాడి అంబేద్కర్ ఆశయాల సాధనకై కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జనసైనికులు మహమ్మద్ రజాక్, మునిగాల పవన్, అక్కేనపల్లి సాయి, ప్రశాంత్, గ్యార బన్నీ, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపల్లి గ్రామంలో జనసేన, టిడిపి, బిజెపిల డోర్ టు డోర్ ప్రచారం మొదటి రోజు





శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి: తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు నాగోతు శెవరయ్య, జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు ఆదేశాల మేరకు జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రివర్యులు సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్నా లక్ష్మీనారాయణని, ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుని అఖండ మెజార్టీతో గెలిపించాలని డోర్ టు డోర్ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ, నాయకులు, జనసేన పార్టీ నకరికల్లు మండలం వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ నాగుర్ వలి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ బత్తుల అప్పారావు, డాక్టర్ అహ్మద్ బుడే, కరాలపాటి వలి, బత్తుల జానకి రామయ్య, బండ జైనుల్లా, బండ సుభాని, తేలుకుట్లకొండ, బత్తుల సాంబ, జనసేన పార్టీ, నక్క వెంకటేశ్వర్లు, చాకిరి కోటేశ్వరావు, చికిలి చిన్న మీరా, చికిలి జాన్ సైదా, చికిలి అల్లానబీ, భూతి ఇన్చార్జిలు, షేక్ కరీముల్లా, సగినాల ఎలమంద, జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 15 ఏప్రిల్ 2024





## విజయవాడ సెంట్రల్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు



శతఘ్ని న్యూస్: విజయవాడ సెంట్రల్: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 27వ డివిజన్ లో గల అంబేద్కర్ విగ్రహానికి డివిజన్ అధ్యక్షులు దాసరి నాగరాజు ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం అనంతరం పాదచారులకు మజ్జిగ, పండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దలు ఉన్నూరు అనురుద్రుడు, జనసేన కృష్ణ పెన్న కమిటీ సభ్యులు శ్రీమతి రావి సౌజన్య, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం సమన్వయ కర్త బొలిశెట్టి వంశీ, 36వ డివిజన్ అధ్యక్షులు యాంపాటి ప్రభూజి, పసుపులేటి విజయలక్ష్మి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పగిడిపల్లి. గిరీష్, ఉన్నూరు క్రాంతి, బండారు వంశీ, రాజనాల శ్రీను, గోపి, చందు, ఉన్నురు బ్రదర్స్ మరియు జనసైనికులు పాల్గొని విజయవంతం చేసారు.

## బలిజ కులస్తుల ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: మదనపల్లె మిషన్ కాంపౌండ్ లో ఉన్న సి.ఎస్.ఐ జే.సి.ఎం కమ్యూనిటీ హాల్లో టీడీపీ, బీజేపీ, జనసేన బలిజ సానుభూతి పరులు నిర్వహిస్తున్న ఈ సమావేశంకి ముఖ్య అతిథిలుగా వచ్చిన రాజంపేట పార్లమెంట్ బీజేపీ అబ్యర్థి మాజీ ముఖ్యమంత్రి వర్యుల నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మరియు మదనపల్లె టీడీపీ ఎమ్మెల్యే అబ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గౌరవ షాజహాన్ బాషాని జంగాల శివరాం రాయల్, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మదనపల్లె మండల ప్రెసిడెంట్ గ్రానైట్ బాబు జనార్దన్ ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు రవి, జనార్దన్ కుమార్, జంగాల గౌతమ్ సతీష్ తదితరులు గజమాలతో సత్కరించారు.

## ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు అంబేద్కర్

శతఘ్ని న్యూస్: నెల్లూరు: భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారని జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, అలాగే చిల్లకూరులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయవేత్తగా సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు అంబేద్కరని, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కరన్నారు. అంబేద్కర్ గారికి నిజమైన నివాళి ఆయన ఆలోచనలను ఆచరించడమేనన్నారు.

కులం, మతం, ప్రాంతం, భాషతో సంబంధము లేకుండా ప్రతి ఒక్కరూ రాజ్యంగ ఫలాలు అందుతున్నాయి అంటే అది ఆయన చలవేనన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చంద్రనీల్, మోహన్, సాయి, తిరుపాలు, సురేష్, గిరి, యశ్వంత్, పెంచలయ్య, దావుద్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ కు జనసేన కిషోర్ గునుకుల ఘననివాళి



శతఘ్ని న్యూస్: నెల్లూరు: డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జనసేన కిషోర్ గునుకుల ఘననివాళి అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారితో మాట్లాడకూడదు.. వీరిని తాకకూడదు.. వారు చదువు కోకూడదు.. వీరు రాజకీయం చేయకూడదు.. అంటూ అనేక రుగ్మతలను రూపుమాపడానికి ఆ రోజుల్లోనే పునాది వేసి ప్రపంచం గర్వించదగ్గ భారత రాజ్యాంగ రచయిత, గొప్ప రాజకీయవేత్త, న్యాయవాది, అన్నింటికీ మించి గొప్ప సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి.. నిజంగా భారతీయులకు అందరికీ పండుగ రోజ. ఈ రోజున స్వేచ్ఛ సమానత్వాలు అందరూ అనుభవించగలుగుతున్నాం అంటే ఆ మహాపురుషుని పుణ్యమే. ఇప్పటికీ నామ మాత్రముగా అణగారిన వర్గాలకు పదవులు ఇచ్చి వారిని నెత్తినెక్కి తొక్కుతున్న పెత్తందారులకు సమాధానం చెబుతూ. అన్యాయంపై తిరగబడిన వారి పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలుపుతూ. ఆ పుణ్య మూర్తి జయంతి సందర్భంగా జనసేన పార్టీ తరపున నివాళులర్పిస్తున్నాం. ప్రతి భారతీయుని గుండెలో అంబేద్కర్ చిరస్మరణీయణం నిలిచి ఉన్నారు అని గర్వంగా తెలుపుతున్నానని కిషోర్ గునుకుల తెలిపారు.

## నూజివీడు జనసేన కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

శతఘ్ని న్యూస్: నూజివీడు నియోజకవర్గం: నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనయాడి వారిని స్మరిస్తూ వారికి ఘన నివాళులు అర్పించిన నూజివీడు నియోజకవర్గ నాయకులు, జనసేన సెంట్రల్ ఆంధ్ర ఎన్నికల కమిటి సభ్యులు పాశం నాగబాబు, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటి సభ్యులు గోంగాడ ఉమామహేశ్వరరావు, వీర మహిళల జక్కుల లక్ష్మి, రామకూరి ప్రేమ్ కుమార్, తోట వెంకట్రావు, సూరిశెట్టి శివ, సింహాద్రి మణికంఠ, నాయుడు కిషోర్, అభి, వడ్డి ప్రసాద్, జనసైనికులు పాల్గొన్నారు.



## గోపాలపురం మండలంలో మద్దిపాటి వెంకటరాజు ఇంటింటి ప్రచారం

శతఘ్ని న్యూస్: గోపాలపురం మండలం, తొక్కిరెడ్డిగూడెం, గుడ్డిగూడెం గ్రామాల్లో శనివారం ఉమ్మడి అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు చేపట్టిన ఇంటింటి ప్రచార కార్యక్రమం జరిగింది. గుడ్డిగూడెం మరియు తొక్కిరెడ్డిగూడెం ఇరు గ్రామ ప్రజల దగ్గర నుంచి మంచి విశ్లేషణ స్పందన వచ్చింది. వెంకటరాజుకి పొత్తు సిద్ధాంతం ప్రకారం సువర్ణరాజు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం మండలం ఉపాధ్యక్షులు పోసిన గణపతి, భీమోలు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు ఉమా, కొవ్వూరుపాడు గ్రామ అధ్యక్షులు ప్రగడ రాంబాబు, హుక్కుంపేట గ్రామ అధ్యక్షులు గేరా ఫణి, టీడీపీ మండల అధ్యక్షులు రొంగ సత్యనారాయణ గారు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రేణులు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

